జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన


Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 189 విశాఖపట్నం | శుక్రవారం 25 మార్చి 2022 | 8 పేజీలు | వెల : 5.00




# సై అంటారా..? సరెండర్ అవుతారా..?

విజయవాడ, మార్చి 24, :కేంద్ర ప్రభుత్వం మళ్ళీ కుండబద్దలు కొట్టింది. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని, పార్లమెంట్ సాక్షిగా తేల్చి చెప్పింది. ఇందుకు సంబదించి విశాఖ వైసీపీ ఎంపీ సత్యనారాయణ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు, కేంద్ర హోమ్ శాఖ శ్యామంత్రి నిత్యానందరాయ్, గతంలో ఇచ్చిన సమాధానమే మళ్ళీ ఇచ్చారు. అదే జిరాక్స్ కాపీని మళ్ళీ సభ ముందుంచారు. "ప్రత్యేకహోదాపై 14వ ఆర్థిక సంఘం సిఫార్సు చేయలేదు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా 32 శాతం నుంచి 42 శాతానికి పెంచాం. ఏపీ విభజన చట్టంలోని చాలా అంశాలు నెరవేర్చాం, హోదా ముగిసిన అధ్యాయం" ఇంతే సంగతులు చిత్తగించ వలెను, ఇదీ నిత్యానందరాయ్, చిద్విలాసంగ ఇచ్చిన సమాధానం. నిజానికి తప్పయినా ఒప్పయిన కేంద్ర ప్రభుత్వం, మాట తప్పిందే కానీ, తప్పిన మాటను మార్చలేదు. గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ఏమి చెప్పిందో, ఇప్పుడూ అదే చెప్పింది. అయితే, అప్పుడు విపక్షంలో వుండి గర్జించిన, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు ఎందుకు పెదవి విప్పడంలేదు. అప్పట్లో ఎంపీలతో రాజీనామా చేయించిన,జగన్ రెడ్డి కేంద్రాన్ని హోదాకోసం డిమాండ్ చేయడం లేదు. అప్పుడు ఎగిరెగిరి పడిన జగన్ రెడ్డి ఇప్పుడు ఎందుకు కుక్కిన పేనులా, కేంద్రం ముందు మోకరిల్లుతున్నారు? ఇందుకోసం రాష్ట ప్రయోజనాలను(మిగతా 2లో..)

# వెనకడుగు వేసే ప్రసక్తే లేదు..

## మూడు రాజధానులపై సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు..

అమరావతి: ఏపీ అసెంబ్లీలో వికేంద్రీకరణపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధానుల వికేంద్రీకరణపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. వ్యవస్థల పరిధిపై రాజ్యాంగం?స్పష్టత ఇచ్చిందంటూ పేర్కొన్నారు. రాజ్యాంగంలో ప్రతీ వ్యవస్థ స్వతంత్రమైనదేనని తెలిపారు. వ్యవస్థలు ఎవరి పరిధిలో వారు ఉంటే సమస్యలు రావని అ?న్నారు. మిగిలిన వ్యవస్థలన్నీ సజావుగా సాగుతాయని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు. చట్టాలు చేసే అధికారం శాసన వ్యవస్థకు ఉంటుందంటూ సీఎం జగన్ స్పష్టంచేశారు. శాసన వ్యవస్థ చట్టాలు చేయకూడదని కోర్టులు చెప్పలేవని తెలిపారు. చట్టాలు చేసే అధికారం శాసనవ్యవస్థకు ఉంటుందని తెలిపారు. మంచి చట్టాలు చేస్తే ప్రజలు మరలా ఎన్నుకుంటారని తెలిపారు. రాజ్యాంగాన్ని, రాష్ట్ర అధికారాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతి ప్రాంతంపై ప్రేమ ఉందని.. అందుకే తాను ఇక్కడ ఇల్లు కట్టుకున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. చట్టాలు నచ్చకపోతే ప్రజలే నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. మంచి చట్టాలు చేస్తే ప్రజలు మరలా ఎన్నుకుంటారని జగన్ అభిప్రాయపడ్డారు.గత ప్రభుత్వం చేసిన విధానాలు నచ్చలేదు కాబట్టే ప్రజలు తమకు తీర్పు ఇచ్చారని.. ఇది ప్రజాస్వామ్య గొప్పతనమని తెలిపారు. ఆరు నెలల్లో రాజధానిని వేల కోట్లతో పూర్తి చేయాలని చెప్పడం.. సాధ్యం కాని టైం లైన్‌ను నిర్దేశించడం సరికాదంటూ సీఎం వ్యాఖ్యానించారు. మొదటి తెలంగాణ ఉద్యమం అభివృద్ధి లేకపోవడం వల్ల వచ్చింది.. రెండోసారి తెలంగాణ ఉద్యమం అభివృద్ధి అంతా ఒకే దగ్గర ఉంటడం వల్ల వచ్చిందంటూ జగన్ పేర్కొన్నారు. వికేంద్రీకరణ వల్ల ఏపీ అన్ని ప్రాంతాలకు న్యాయం జరుగుతుందని కేంద్రం ఏర్పాటు చేసిన శివరామకృష్ణన్ కమిటీనే చెప్పిందన్నారు.ఇదే విషయాన్ని పరిగణలోకి తీసుకొని 3 రాజధానుల బిల్లు తీసుకొచ్చామంటూ జగన్ పేర్కొన్నారు. ధర్మాసనంపై విశ్వాసం ఉందని..(మిగతా 2లో..)



## ప్రధాని మోడీని కలిసిన ఎంపీ విజయసాయిరెడ్డి..

### పలు అంశాలపై చర్చ



ఢిల్లీ: వైఎస్ఆర్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాలు సందర్భంగా ఎంపీ విజయసాయి రెడ్డి గురువారం ప్రధాని మోడీతో కాసేపు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ప్రధాని మోడీకి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు అంశాలపై.. రావాల్సిన నిధులపై ప్రధాని మోడీకి ఎంపీ వివరించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి సహాయసహకారాలు అందించాలని ఎంపీ.. ప్రధాని మోడీని కోరారు. ఏపీలోని సమస్యలతోపాటు పెండింగ్ నిధులు, హామీలపై చర్చించినట్టు ఎంపీ విజయసాయి రెడ్డి ట్విట్ చేసి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వినాయకుడి ప్రతిమను బహూకరించారు. దీంతోపాటు ప్రధాని మోడీని శాలువాతో సత్కరించారు. కాగా.. రాష్ట్రంలో బీజేపీ జగన్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో.. వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రధాని మోడీతో భేటీ కావడం ప్రధాన్యం సంతరించుకుంది.

## మోదీ ప్రజల్ని పట్టించుకోరు : రాహుల్



న్యూఢిల్లీ : ప్రజలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పట్టించుకోరని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గురువారం ఆరోపించారు. ప్రజలు, కార్మికులు లేదా కోవిడ్-19 రోగుల పట్ల మోదీకి శ్రద్ధ లేదన్నారు. కోవిడ్ రోగులకు ఉచిత చికిత్స అందలేదని, గడచిన రెండేళ్ళలో ఆత్మహత్యల సంఖ్య పెరిగిందని చెప్తున్న వార్తా కథనాలను ప్రస్తావించారు. రాహుల్ గాంధీ గురువారం ఇచ్చిన ట్వీట్‌లో, "కోవిడ్ బాధితులకు ఉచితంగా చికిత్స చేశారా? లేదు. పేదలకు, కార్మికులకు కనీస ఆదాయం ఉందా? లేదు. చిన్న తరహా పరిశ్రమలు మునిగిపోకుండా కాపాడారా? లేదు. పీఎం పట్టించుకోరు!" అని పేర్కొన్నారు. గడచిన రెండేళ్ళలో ఆర్థిక ఒడుదొడుకుల వల్ల ఆత్మహత్యల సంఖ్య పెరిగిందని, ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద కోవిడ్ రోగులకు ఉచిత చికిత్స అందలేదని చెప్తున్న వార్తా కథనాలను జత చేశారు. రాహుల్ ట్వీట్ చేసిన వార్తా కథనాల్లో తెలిపిన వివరాల ప్రకారం, కోవిడ్-19 మహమ్మారి కారణంగా భారత దేశంలో అనేక మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఆర్థిక ఒడుదొడుకుల వల్ల ఆత్మహత్యల సంఖ్య పెరిగింది. ఎంతో గొప్పగా ప్రచారమవుతున్న ఆరోగ్య బీమా పథకం ఆయుష్మాన్ భారత్ పేదల ఆసుపత్రి బిల్లుల చెల్లింపుల్లో విఫలమైంది. కోవిడ్ కారణంగా ఆసుపత్రిలో చేరినవారిలో కేవలం సుమారు 12 శాతం మందికి మాత్రమే ఈ పథకం క్రింద ఉచిత వైద్యం అందింది.


## నేడు ముఖ్యమంత్రిగా యోగి ప్రమాణం

లక్నో: యోగి ఆదిత్యనాథ్ యూపీ బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎంపికయ్యారు. లక్నోలో జరిగిన బీజేపీ ఎమ్మెల్యేల



సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా హాజరయ్యారు. యోగిని బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకోవాలంటూ సురేశ్ ఖన్నా పెట్టిన తీర్మానానికి అంతా మద్దతు తెలిపారు. మరోవైపు యోగి నేడు యూపీ గవర్నర్ ఆనంది బెన్ పటేల్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతివ్వాలని కోరనున్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు లక్నో ఇకానా స్టేడియంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులు, బీజేపీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకానున్నాం

## రోడ్డు ప్రమాదంలో.. ముగ్గురు దుర్మరణం



ప్రకాశం: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జిల్లాలోని యర్రగొండపాలెం మండలంలోని కొత్తపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కారు ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో 10 మందికి తీవ్ర గాయాలయినట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై స్థానికుల నుంచి వివరాలు సేకరించామని.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రయాణికుల భద్రతపై ప్రభుత్వం సీరియస్..



ఢిల్లీ: రోడ్డు భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, నిబంధనలు మరింత కఠినతరం చేసినట్లు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ అన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ చలాన్ల పై పార్లమెంట్‌లో మంత్రి మాట్లాడారు. రోడ్డు భద్రత విషయంలో అవగాహన కల్పించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రభుత్వం నిరంతరం కఠిన చర్యలు తీసుకుంటోందని అన్నారు. పార్లమెంట్ లో ఇచ్చిన సమాచారం ప్రకారం.. 2021 సంవత్సరంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు సుమారు 2 కోట్ల చలాన్లు జారీ చేయబడ్డాయి. వాటిపై సుమారు 1900 కోట్ల జరిమానా విధించినట్లు చెప్పారు. అదే సమయంలో, ఈ ఏడాది మార్చి 15, 2022 వరకు 40 లక్షల చలాన్లు జారీ చేశారు. రోడ్డు భద్రతపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూనే ఆయన పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని నితిన్ గడ్కరీ సభకు తెలిపారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# అట్టహాసంగా బాలోత్సవ వేడుకలు



అనంతపురం: అనంతపురం నగరంలో ఆర్ట్స్ కళాశాల మైదానంలో, ఉదయం బాలోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమైనాయి.ఉత్సవాల కమిటీ సెక్రటరీ శ్రీనివాసరావు, నిర్వాహకులు ఐద్వా సావిత్రి, యుటియఫ్ జిలాన్ ఆధ్వర్యంలో తొలుత దిశా శ్రీనివాసులు గారిచే జాతీయ పతాకవిష్కరణ, మరియు మేడం షమీమ్ షఫీవుల్లా గారిచే బాలోత్సవ పతాకవిష్కరణ గావించారు. తరువాత సభా వేదిక అధ్యక్షులుగా మేడం షామీమ్ షఫీవుల్లా గారు, ముఖ్య అతిథులుగా దిశా అధికారి శ్రీనివాసులు, జె వి వి నాయకులు గేయానంద్, అక్బర్ సాబ్, యల్కెపి సెక్రటరీ పద్మజ, జిరసం కంబదూర్ నబిరసూల్, అతిథులు గా మహాబోధి కృష్ణమూర్తి, మధురశ్రీ, ఆశావాది శశాంక, జెవివి ఈశ్వరయ్య, ఉద్దండం చంద్రశేఖర్, దీవెన, నిర్వాహకులు ఐద్వా సావిత్రి, శ్రీనివాసరావు తదితరులు ఆశీనులయ్యారు.సభా ప్రారంభంలో అధ్యక్షులు, అతిథులు మాట్లాడుతూ పిల్లలకు శుభాకాంక్షలు తెలిపి, విద్యార్థుల్లో దాగున్న కళలు వెలికితీయాలని, మానసికొల్లాసంగా, ఆట పాటలతో చదువుతూ ఎదగాలని, ముఖ్యంగా ఆధునిక టెక్నాలజీ సెల్ ఫోన్ ల వల్ల విద్యార్థుల భవిష్యత్తు బాగా నష్టపోతోందని, సమయం వృథా అవుతోందని వీటికి దూరంగా ఉండాలని తెలిపారు. అంతెగకుండా తల్లిదండ్రులు, పెద్దలు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.చివరగా యుటియఫ్ రియాజ్ వందన సమర్పణతో సభ ముగిసింది.సభకు ముందు దేశభక్తిపై డప్పు లక్ష్మీనారాయణ బృందం మరియు చిన్నారులచే నృత్యం, గీతాలతో స్వాగతం పలికారు.సభనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులకు సంస్కృతిక పోటీలు ఈశ్వరయ్య, లక్ష్మి నారాయణ నిర్వహణలో జడ్జిలుగా యల్కెపి వెంకటసుబ్బయ్య వ్యవహ రించారు. ప్రసూన, రామిరెడ్డి, రాజమోహన్, ఐద్వా నాయకురాల్లు అనేకమంది పురప్రముఖులు, సాహితీ వేత్తలు, వివిధ స్కూళ్ల అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, పాత్రికేయులు, టీవీ బృందాలు పాల్గొన్నారు.

## ఖాదర్ భాషాకి హఠాత్తుగా దర్గా ల మీద దర్గా పీఠాధిపతుల మీద ప్రేమ పుట్టుకు రావడం సంతోషం



విజయవాడ, ,ప్రజాపాలన ప్రతినిధిమార్చి24:ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఖాదర్ భాషాకి హఠాత్తుగా దర్గా ల మీద దర్గా పీఠాధిపతుల మీద ప్రేమ పుట్టుకు రావడం సంతోషకరమని అల్తాఫా రాజా అన్నారు.గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాదర్ భాషా మీరు అపర కోటీశ్వరులు, రూపాయి జీతం తీసుకోకుండా, కనీసం టి ఏ లు, డి ఎ లు లేకుండా విధులు నిర్వహిస్తున్నారు. మీ త్యాగం చాలా సంతోషకరమని అల్తాఫా రాజా అన్నారు. మీలాంటి వారికి మా ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీ స్థాయిని,త్యాగాన్ని గుర్తించి రాజ్యసభ లాంటి మంచి పదవి ఇవ్వాలని ఆశిస్తున్నాను, అవసరమైతే కలిసికట్టుగా పోరాడుదామన్నారు.కాని వక్ఫ్ బోర్డులి అనేది సున్ని సాంప్రదాయానికిలి సంబంధించిన వ్యవహారం కాబట్టి మేము ముమ్మాటికీ చైర్మన్ పదవి విషయంలో మిమ్మల్ని వ్యతిరేకించడం జరుగుతుందని తెలిపారు.బుధవారం జరిగిన ప్రెస్ మీట్ లో కొంతమంది పీఠాధిపతులు కాని పీఠాధిపతులను నీ పక్కన కూర్చోబెట్టుకొని బాబాలు వేరు సాదాద్ వేరు అని చెప్పించటం అత్యంత బాధాకరమన్నారు.నిజంగా పీఠాధిపతులకు దర్గా ల పైన ప్రేమ ఉంటే హజారత్ బాజీ వహీద్ బాజీ బాబా దర్గా పీఠాధి పతుల పై సస్పెన్షన్ ఎత్తివేయాలి అని ఆయన కోరారు. కోటి రూపాయల కంటే ఆదాయం కలిగిన దర్గా లను టార్గెట్ చేసి వక్ఫ్ బోర్డు వారు డైరెక్ట్ మేనేజ్మెంట్ లోకి తీసుకొని నడుపుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కనుమూరు దర్గా కోట్ల రూపాయల ఆదాయం బోర్డు వారు జరుగుతుంది అన్నారు. ఇలా అనేక చోట్ల ఎక్కువ ఆదాయం కలిగిన దర్గా పీఠాధిపతి లపై ముజాఫర్లపై తప్పుడు కేసులు పెట్టి వాళ్ళకు నోటీసులు ఇచ్చి బెదిరిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఔరంగజేబ్రారాజు రాజు మాకు ఇచ్చిన ఈనామ్ భూమిని 1861 లో ఇనామ్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆ కాలంలో ఇచ్చిన టైటిల్ డీడ్ ఆ తర్వాత 1964 లో వక్ఫ్ బోర్డు వచ్చిందని తెలిపారు.అంటే మేము వచ్చిన తర్వాతే వక్ఫ్ బోర్డు వచ్చింది కానీ వక్ఫ్ బోర్డు వచ్చిన తర్వాత మేము రాలేదు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రసిద్దిగాంచిన చరిత్ర కలిగిన కొండపల్లి ప్రాంతం దర్గాలు పీర్ల పంజాలు, పురాతన మసీదులు, స్మశాన వాటికలు, వందల సంఖ్యలో ఇంకెన్నో మాన్యాల తో ఆధ్యాత్మిక ఆదర్శమైన గ్రామం సర్కార్ ముస్తఫా నగర్ కొండపల్లి. అందుకే ప్రతిరోజు ఆకలితో ఉన్న వాడికి అన్నం పెట్టాలని ఒక సంకల్పంతో రాబోయే తరాలకు కొండపల్లి ఆధ్యాత్మిక ఆదర్శవంతమైన చరిత్ర తెలుసుకోవాలని నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఒక సేవకుడిగా ముందుకు సాగుతానని తెలియజేస్తున్న. పొగడ్తలకు లొంగిపోను విమర్శలకు భయపడను ఇది అల్తాఫ్ బాబా వ్యక్తిత్వం మని అన్నారు.

## వెనకడుగు వేసే ప్రసక్తే లేదు..

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు తీర్పుపై న్యాయ సలహా తీసుకుంటున్నామని సీఎం చెప్పారు. అమరావతి రైతులకు అండగా ఉంటామని.. రైతుల ప్రయోజనాలను కాపాడుతామని పేర్కొన్నారు. అందరికీ మంచి చేయడానికే తమ ప్రభుత్వం ఉందన్నారు.

**రాజధానిపై రాష్ట్రానిదే నిర్ణయమని కేంద్రమే చెప్పింది**

రాజ్యాంగం ప్రకారం చట్టం చేసే అధికారం శాసన వ్యవస్థకే ఉందని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీలో ఇవాళ వికేంద్రీకరణపై చర్చ సందర్భంగా.. ఆయన ప్రసంగించారు. పరిపాలన వికేంద్రీకరణపై శాసన వ్యవస్థకు ఎలాంటి అధికారం లేదని హైకోర్టు చెప్పింది. రాజధానిపై కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సింది ఏదీ లేదని చెప్పింది కోర్టు. కానీ, కేంద్రం ఏమో రాజధానిపై నిర్ణయం తమదే అని ఎక్కడా చెప్పలేదు. పైగా రాష్ట్రానిదే తుది నిర్ణయమని అఫిడవిట్ కూడా ఫైల్ చేసింది. టీడీపీ ఎంపీ కేశినేని నాని అడిగిన ఓ ప్రశ్నకు పార్లమెంట్‌లో సమాధానం ఇచ్చింది కేంద్రం. పైగా హైకోర్టు ఎక్కడ ఉంటే అక్కడే రాజధాని అనే వాదనను కూడా కేంద్రం కొట్టిపారేసింది.

**అందుకే మాకు అధికారం ఇచ్చారు**

అయినా నెలరోజుల్లో లక్ష కోట్ల రూపాయలతో రాజధాని కట్టేయాలని కోర్టులు ఎలా డిక్టేట్ చేస్తాయి? అన్ని వ్యవస్థలు వాటి పరిధిలో ఉండాలి. లేకుంటే సిస్టమ్ మొత్తం కుప్పకూలి పోతుంది. రాజధానిపై వాళ్లంతకు వాళ్లే ఊహించుకుని పెట్టుకున్నారు. అటు గుంటూరు కాదు.. ఇటు విజయవాడ కాదు.. తమకు బినామీలకు భూములున్న చోట రాజధాని పెట్టారు. గత ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకించారు కాబట్టే వైసీపీకి ప్రజలు ఘన విజయం కట్టబెట్టారు. వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని శివరామకృష్ణ కమిటీ కూడా తేల్చి చెప్పింది.శాసన వ్యవస్థ ఓ చట్టాన్ని చేయాలా? వద్దా? అని కోర్టులు నిర్ణయించలేవు. రాజ్యాంగం ప్రకారం.. చట్టం చేసే అధికారం ఒక్క శాసన వ్యవస్థకే ఉంది. సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నా.. ఆచరణా సాధ్యం కానీ తీర్పు ఇచ్చింది హైకోర్టు. అభివృద్ధి వికేంద్రీకరణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. మూడు రాజధానుల బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో మాటలన్నింటికి కట్టుబడి ఉన్నాం అని సీఎం జగన్ మరోమారు స్పష్టం చేశారు.

**న్యాయవ్యవస్థపై గౌరవం ఉంది, అలాగే..**

మాస్టర్ ప్లాన్ కాలపరిమితి 20 ఏళ్లు అని అప్పటి ప్రభుత్వం చెప్పింది. ప్రతీ ఐదేళ్లకొకసారి సమీక్షించాలని కూడా రాశారు. ఇది ఆచరణ సాధ్యం కాదని అందరికీ తెలుసు. లక్ష కోట్లు అనేది ఇరవై ఏళ్లకు 15 నుంచి 20 లక్షల కోట్ల రూపాయలు అవుతుంది. ఈ ప్రాంతం మీద నాకు ప్రేమ ఉంది కాబట్టే ఇక్కడే ఇల్లు కట్టుకున్నా. ఇక్కడి నుంచి మాట్లాడుతున్నా. మాకు హైకోర్టుపై గౌరవం ఉంది. అలాగే రాష్ట్ర అసెంబ్లీ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాకు ఉంది. ఇవాళ చర్చ జరగకపోతే చట్టాలు చేయాల్సింది శాసన సభా? లేదా కోర్టులా? అనేది క్వశ్చన్ మార్క్ అవుతుంది.

రాజధానే కాదు.. రాష్ట్ర సంక్షేమం కూడా మాకు ముఖ్యం. వికేంద్రీకరణకు అర్థం అన్ని ప్రాంతాల అభివృద్ధి. అడ్డంకులు ఎదురైనా.. వికేంద్రీకరణ ఒక్కటే సరైన మార్గం. న్యాయవ్యవస్థ మీద అచంచల గౌరవం, విశ్వాసం ఉంది. అలాగే.. అందరికి మంచి చేయడమే ప్రభుత్వం ముందున్న మార్గం. న్యాయ సలహాలు తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చలు జరుపుతున్నాం. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా పరిపాలన వికేంద్రీకరణను ఓ కొలిక్కి తెస్తాం. రాబోయే తరాలకు మంచి చేయడమే ప్రభుత్వ లక్ష్యం. అందరికీ మంచి చేయడానికే మా ప్రభుత్వం ఉంది. రాజధానికి భూములు ఇచ్చిన వారికి న్యాయం చేస్తూ.. వికేంద్రీకరణ విషయంలో వెనకడుగు వేసేది లేదని సీఎం జగన్ స్పష్టం చేశారు.

## విజయవాడ పార్లమెంటు పరిధిలో పార్స్ నూతన నియామకాలు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : మాస్టర్ కి ఛానల్ ఆఫీస్ నందు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ నమ్మి అప్పారావు అధ్యక్షతన విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం మాస్టర్ కీ టీవి కార్యాలయం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాజ్యాధికార సమితి నియమ నిబంధనలకు ఆకర్షితులైన ఉపాధ్యాయ విభాగం లెక్చరర్స్ విభాగం టైలర్స్ విభాగం నుండి నూతనంగా నియమింపబడిన వారికి నమ్మి అప్పారావు చేతుల మీదగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఉపాధ్యాయ విభాగం నుండి రేమల్లి రమేష్ నియామక పత్రం అందుకున్నారు. లెక్చరర్స్ విభాగం నుండి పొట్లూరి దేవరాజ్ నియామక పత్రం అందుకోవడం జరిగింది. టైలర్స్ విభాగం నుండి రిక్క గురుమూర్తి నియామక పత్రం అందుకోవడం జరిగింది. నూతనంగా నియామకమైన అనుబంధ విభాగ అధ్యక్షులకు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సీడబ్ల్యూసీ మెంబెర్ ఆంధ్ర రాష్ట్ర ఇంచార్జ్ గూడూరు సీతామహాలక్ష్మి మరియు నేషనల్ కన్వీనర్ కటికల శివ భాగ్య రావు బహుజన ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సభ్యులు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ బాజీ తదితరులు పాల్గొన్నారు

## సై అంటారా..? సరెండర్ అవుతారా..?

(మొదటి పేజీ తరువాయి)


కేంద్రానికి తాకట్టు పెడుతున్నారు? ఇదే ఇప్పుడు అందరి ముందున్న ప్రశ్న. కేంద్ర ప్రభుత్వం తాజాగా, మరోమారు, ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని తెగేసి చెప్పిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడేమి చెపుతారు? ఏమి చేస్తారు? ఇప్పటికైనా కళ్ళు తెరిచి, కేంద్ర ప్రభుత్వం పై 'ధర్మ పోరాటం' తరహా పోరాటానికి సిద్ధమవుతారా? అనే చర్చ ఇప్పుడు రాజకీయ, మీడియా వర్గాల్లో జోరుగా సాగుతోంది. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని నమ్మించి మోసం చేసింది. ప్యాకేజి వలన హోదాకు మించి ప్రయోజనాలు ఉంటాయని, నమ్మ బలకింది. చివరకు అదీ ఇదీ ఏదీ లేకుండా చేసింది. ఈ నేపథ్యంలోనే, తెలుగు దేశం ప్రభుత్వం, అప్పటి ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు, కొంచెం అలస్యంగానే అయినా, బీజేపీతో తెగ తెంపులు చేసుకున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు,'ధర్మ పోరాటం' చేశారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని జాతీయ స్థాయిలో ఎండగట్టారు. అయినా కేంద్రం లొంగి రాలేదు, అనుకోండి, అది వేరే విషయం. అదలా ఉంటే, 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ప్రత్యేక హోదా విషయంలో ఎన్నో ప్రగల్భాలు పలికి, ఎన్నో వాగ్దానాలు చేసిన జగన్ రెడ్డి, ఇప్పుడు ఏమి సమాధానం చెపుతారు. నిజమే, ఇప్పుడు ఆయన కొత్తగా చెప్పేది ఏమీ ఉండక పోవచ్చును. ఎందుకంటే, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందే జగన్ రెడ్డి హోదా విషయంలో చేతులెత్తేశారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు మరొకరి అవసరం లేకుండా, బీజేపీ/ఎన్డీఏకి 350వరకు సీట్లు వచ్చాయి, కాబట్టి, విజ్ఞప్తులు, విన్నపాలు చేయడం తప్పించి ఇక చేయ గలిగింది ఏమీ లేదని, చేతులు ఎత్తేశారు. నిజమే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, సంఖ్యాబలం చాలా కీలకం. అందులో సందేం లేదు. ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి, ప్రభుత్వాలను కూల్చి వేయడానికి సంఖ్యా బలం చాలా కీలకం. కానీ, ప్రజాందోళనకు, చట్ట సభల్లో సంఖ్యతో సంబంధం లేదు.ఇందుకు మన కళ్ళముందే, ఎన్నో ఉదాహరణలున్నాయి. వ్యవసాయ చట్టాల రద్దుకు రైతులు చేసిన ఆందోళనకు తలోగ్గే కేంద్ర ప్రభుత్వం చట్టాలను వెనక్కి తీసుకుంది. వరసగా రెండవ సారి సొంత బలంతో అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీనే రైతులకు క్షమాపణలు చెప్పి మరీ చట్టాలను వెనక్కి తీసుకున్నారు. సో.. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ/కూటమికి సంఖ్యాబలం ఉంది కాబట్టి, అదొక సాకుగా చూపింది కేంద్రంతో కాంప్రమైజ్' అవుతామంటే, ప్రజలు హర్షించారు. ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చున్నా ప్రజలు ఊర్కోరని, ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఉద్యమాలు, ఆందోళన కాకపోయినా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా, రాజ్యసభలో అనేక కీలక బిల్లులు ఆమోదం పొందడంలో కేంద్ర ప్రభుత్వం వైసీపీ సహా అనేక ప్రాంతీయ పార్టీలపై ఆధార పడింది.అలాంటి సందర్భాలలో కూడా వైసీపీ, జీహుజూర్' పాలసీనే ఫాలో అయింది కానీ, హోదా సాధనకు అదొక సాధనంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేయలేదు. ఇలా గడచిన మూడేళ్ళుగా కేంద్రం అడుగులకు మడుగులొత్తుతూ వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం, వైసీపీ పార్టీ ఇప్పటికైనా,కళ్ళు తెరుస్తారా? ఇప్పుడు మరో మూడు నెలలలో జరగనున్న రాష్ట్రపతి ఎన్నికను అవకాశంగా తీసుకుని, హోదా కోసం పట్టు పడతారా? అంటే, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అలాంటి ఆలోచన చేస్తున్న దాఖలాలు ఏవీ కనిపించడం లేదని అంటున్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కూడా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ/ఎన్డీఎకి తమ అభ్యర్ధులను గెలిపించుకునేందుకు, తమకు ఉన్న 48 శాతం ఓటుకు మరో మూడు శాతం ఓటు తక్కువ పడుతోంది. గతంలో వైసీపీతో పాటుగా అప్పటికి జాతీయ రాజకీయాల్లో తటస్థంగా ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్' కూడా బీజేపీ అభ్యర్ధులకు మద్దతు ఇచ్చారు. కానీ, ఇప్పుడు, కేసీఆర్ బీజేపీ ప్రత్యర్ధి శిబిరంలో చేరి పోయారు. సో..ఎలెక్టోరల్ కాలేజీలో 4 శాతం బలమున్న వైసీపీ మద్దతు, బీజేపీకి కీలకంగా మారింది. ఏ నేపథ్యంలో ఈ చివరి అవకాశాన్ని అయినా జగన్ రెడ్డి సద్వినియోగం చేసుకుంటారా? రాష్ట్రపతి, ఉప రాష్ట్ర పతి ఎన్నికల్లో మా మద్దతు కావాలంటే, హోదా ఇవ్వాల్సిందే, అని బీజేపీ ముందు రాష్ట్ర ప్రజల డిమాండ్ ఉంచుతారా? లేక, మాములుగా ఎప్పటిలానే,రాష్ట్రం నోట్లో మట్టి కొట్టినా సరే కానీ, అక్రమాస్తుల కేసుల నుంచి కాసింత బయట పడేయండని కేంద్రానికి మళ్ళీ 'సరెండర్' అవుతారా?ఇప్పుడు ఇదే అందరి నోట వినిపిస్తున్న మాట. మరి జగన్ ఏమి చేస్తరు.. కేంద్రంపై పోరుకు సాయి అంటారా ? సరెండర్ అవుతారా ? చూడవలసి వుందని అంటున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యంగా,ఎమ్మెల్యే, ఆయన తనయుడు చేస్తున్న కృషి ప్రశంసనీయం




చీరాల,మార్చి 24,ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యంగా, పార్టీలకతీతంగా ఎమ్మెల్యే కరణంబలరామ్, ఆయన తనయుడు వెంకటేష్‌బాబు లు చేస్తున్న కృషి, నిజంగా ప్రశంసనీయమని, స్ఫూర్తిదాయకమని, వార్డు అభివృద్ధియే ధ్యేయంగా, గడప గడపకు వైఎస్సార్సీపీ కార్యక్రమం నిర్వహిస్తుందని, 28,29వ వార్డ్‌ల కౌన్సిలర్‌లు కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్ లు స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్‌రెడ్డి మరియు ఎమ్మెల్యే కరణం బలరాంకృష్ణమూర్తి ఆదేశాల మేరకు, వైసిపి యువనేత కరణంవెంకటేష్‌బాబు ఆధ్వర్యంలో, గడప గడపకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా, గడప గడపకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా, 28,29వ వార్డ్ లలో కౌన్సిలర్ లు కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్ లు, గడప గడపకు తిరిగి ప్రభుత్వపథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల సమస్యలు తెలుసు కుని, ఎమ్మెల్యే కరణంబలరాంకృష్ణమూర్తి, వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ యువనేత కరణంవెంకటేష్ బాబుల ద్వారా, సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కుంచాలరాంబాబు, పునాటి రవి, కొమ్మూరి రాజేష్, వల్లూరి వెంకటస్వామి, కుంచాల శ్రీను, ఇందేటి దుర్గప్ర సాద్, బట్టులక్ష్మీనారాయణ, కొప్పోలునాగేశ్వరరావు, మొగిలిసాంబయ్య, సచివాలయసిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధురాలకు అమ్మ ఓల్డేజ్ హోమ్ ఉచిత వైద్య సహాయం



విజయవాడ ,ప్రజాపాలన ప్రతినిధి : వృద్దులకు చేయూతనివ్వడం తన లక్ష్యమని అమ్మ ఓల్డేజ్ హోమ్ అండ్ హోమ్ కేర్ నర్సింగ్ సర్వీసెస్ నిర్వాహకులు డి.రాంబాబు తెలిపారు. ఆటోనగర్ యస్.ఆర్.ఎమ్.టి.రోడ్డు లో గుడిసెలో నివసిస్తున్న ఓ వృద్ధురాలు షేక్ అమీనా బి(90) అచేతన స్థితిలో ఉందని స్థానికులు డి.రాంబాబు కు విషయం తెలుపగా....వెంటనే తన వైద్య సిబ్బందితో వృద్ధురాలకు ఉచిత వైద్య సదుపాయాలను కల్పించారు.ఆ వృద్ధురాలకు ఎటువంటి అవసరాలున్నా తమను సంప్రదించవచ్చని వృద్ధురాలు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.అలాగే అక్కడ నివసిస్తున్న వృద్ధులకు ఉచిత వైద్యం తో పాటు మందులను, దుప్పట్లను, పండ్లను పంపిణీ చేశారు.ఇక్కడ నివసిస్తున్న వృద్ధులకు ఆర్థిక, వైద్య అవసరాలు ఏమైనా ఉంటే తమను సంప్రదించవచ్చని తెలిపారు.కార్యక్రమంలో స్థానికులు మహమ్మద్ హమీద్, అమ్మ ఓల్డేజ్ హోమ్ అండ్ హోమ్ కేర్ నర్సింగ్ సర్వీసెస్ ట్రెజరర్ డి. సుధీర్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా, సంక్షేమపథకాలు అందిస్తాం: 15వ వార్డు కౌన్సిలర్ దాసరి శారద



చీరాల, మార్చి24,ప్రజాపాలన : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, వార్డు అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామని, వార్డ్ ప్రజలకు, 15వ వార్డు కౌన్సిలర్ దాసరి శారద, వైసిపి నేత, ప్రముఖ సి.ఎ.దాసరి రామకృష్ణప్రసాద్ లు హామీ ఇచ్చారు.పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు, అందించటమే లక్ష్యమన్నారు.ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కరణం బలరాంకృష్ణమూర్తి ఆదేశాల మేరకు, వైసిపి యువనేత కరణంవెంకటేష్‌బాబు ఆధ్వర్యంలో,గడప గడపకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా, 15వ వార్డ్‌లో విస్తృతంగా, వార్డులోని గడప గడపకు వైసిపి నాయకులతో కలిసి పర్యటిస్తున్నారు. స్థానిక నాయకులతో కలిసి, ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ, వారిసమస్యలు అడిగి తెలుసుకుంటూ, గత 7రోజులుగా గడప గడపకు తిరిగి, ప్రజల సమస్యలు తెలుసుకుని, ఎమ్మెల్యే కరణంబలరామ్, వైసిపి యువనేత కరణం వెంకటేష్ ద్వారా, సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజలకు హామీ ఇచ్చారు. చీరాల మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులోని విస్తృత ప్రచారంలో, పెద్ద సంఖ్యలో మహిళలు,సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# గుంటూరులో మిర్చిబోర్డు ఏర్పాటు చేయండి

## పార్లమెంట్‌లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి



ఢిల్లీ.మార్చి 24. ప్రజాపాలన ప్రతినిధి :మిర్చి పంట ఉత్పత్తిలో గుంటూరు జిల్లా దేశంలోనే అగ్రగామిగా ఉందని, దేశంలో పండించే పంటలో 37శాతం గుంటూరు నుంచే పండుతుందని, రైతులకు ఉపయుక్తంగా ఉండేందుకు గాను గుంటూరులో మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మిర్చి పంట ఎగుమతిలో భారతదేశంలో అగ్రగామిగా ఉంటే ఇందులో ఆంధ్రప్రదేశ్ ఎక్కువ పంట పండించే రాష్ట్రంగా ఉందన్నారు. గుంటూరు, నరసరావుపేట ప్రాంతాల్లో ఎక్కువగా మిర్చిసాగు జరుగుతుందన్నారు. ఈ ప్రాధాన్యత దృష్ట్యా వాణిజ్య స్టాండింగ్ కమిటీ గుంటూరులో మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిందని పేర్కొన్నారు. పొగాకు బోర్డు ఉండటం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, గిట్టుబాటు ధరలు పొందేందుకు, నేరుగా లావాదేవీలు చేసుకునేందుకు వారి సమస్యలను పరిష్కరించేందుకు బోర్డు ఉపయుక్తంగా ఉంటోంది. ఇలాగే మిర్చిబోర్డు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. అలాగే గుంటూరులో ఉన్న పొగాకు బోర్డును మరింత పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. పొగాకు రైతు ధైర్యంగా పంటను వేసేందుకు, పంటలను క్రమబద్ధీకరించుకోవడానికి, గిట్టుబాటు ధరలు పొందేందుకు, నేరుగా తమ సమస్యలను చర్చించుకోవడానికి రైతులకు వెన్నుదన్నుగా ఈ బోర్డు నిలుస్తుందని పేర్కొన్నారు. కానీ ఆదాయాన్ని గడిస్తూ, సేవలు అందిస్తున్న ఈ బోర్డులో కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఈ బోర్డులో 700మంది ఉద్యోగస్తులు ఉండాల్సి ఉండగా, 300మంది మాత్రమే అందుబాటులో ఉన్నారని, దీన్ని పరిష్కరించాలని కోరారు. అలాగే ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 3శాతం డీఏ పెరుగుదల అంశాన్ని పరిష్కరించాలని విన్నవించారు. ఆక్వాకల్చర్ ఎగుమతుల్లో భారతదేశంలో అగ్రగామిగా ఉండగా.. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రధాన పాత్ర పోషిస్తూ ముందజలో ఉందన్నారు. ఇంత ప్రధాన్యత ఉన్న మనదేశంలో ఆక్వాకల్చర్ విషయంలో ఎగుమతిదారులకు మేలు చేకూరుస్తూ ఉన్న.. మర్చండైస్ ఎక్స్‌పోర్ట్స్ ఇన్‌సెంటివ్ స్కీంను రద్దు చేయడం బాధాకరం అని అన్నారు. 2020 ఆగస్టు 31న ఉత్తర్వులు ఇచ్చి అర్ధాంతరంగా ఈ స్కీంను రద్దుచేశారు. ఎగుమతిదారులకు సమయం కూడా ఇవ్వకుండా ఉత్తర్వులు ఇచ్చిన కొన్ని రోజుల్లోనే రద్దు చేశారు. రూ.2కోట్లు పైబడిన కంపెనీల వారికే ఈ స్కీం వర్తించేలా ఉత్తుర్వులు ఇచ్చారు. కానీ రూ.2కోట్లు దాటిన కంపెనీలు దేశంలో 2శాతం ఉన్నాయన్నారు. ఈ ఆక్వాసాగుకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా.. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) స్కీంను వర్తింపచేయాలని, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలకు అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉండాలని విన్నవించారు.

## రాష్ట్రంలో దళితులకు రక్షణ కరువు

### ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ



నరసరావుపేట.మార్చి 24. ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రంలో లో ఎక్కడ చూసినా దళితులపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోకపోవడం పై ఎం ఆర్ పి ఎస్ ఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం నరసరావుపేట ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం ఆర్ డి ఓ శేషి రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు మీ రయ్య మాదిగ మాట్లాడుతూ కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం లోని బింగిదొడ్డి గ్రామంలో దళితులపై దాడులు జరిగాయని గ్రామానికి చెందిన మద్దిలేటి మాదిగ , దేవరాజు మాదిగ, మద్దమ్మ పై వేటకొడవళ్లతో, రాడ్ల తో దాడులు చేశారని అన్నారు. అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాలకు చెందిన లక్ష్మణ్, ఆదినారాయణ, మహేష్, రాజేష్ ఉద్దేశ్యపూర్వకంగా మూకుమ్మడిగా దాడి చేశారని అన్నారు. దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కేసు నమోదు చేయాలని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా దళితులపై దాడులు ఎక్కువ జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు ఆపటం లో విఫలమయ్యాయని అన్నారు. రాష్ట్రంలో లో ఇదే విధంగా దాడులు నిర్వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మురళీ దాసు మాదిగ , నరసరావుపేట టౌన్ అధ్యక్షుడు నందిగం ప్రసంగి మాదిగ, నరసరావుపేట బుడబుక్కల సంఘం ప్రెసిడెంట్ సైదులు చిన్న, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి ఆనందరాజు, ఉదయగిరి పాల్ కుమార్, గుండాల ఆనంద్, కాల్వ ఏసోబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## 14వ వార్డు లో ఇంటింటికి డస్ట్ బిన్స్ పంపిణీ



నరసరావుపేట.మార్చి 24. ప్రజాపాలన ప్రతినిధి :నరసరావుపేట శాసన సభ్యులు గోపీరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు 14వ వార్డులో ప్రతి ఇంటికి మూడు డస్టుబిన్స్ అందచెయ్యడం జరిగింది . గురువారం వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి డ స్ట బిన్స పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తలారి నాని , పాతర్ల చిన్ని , గడ్డం బాబు , మరియు వార్డు వార్డు ఎడ్విన్ కరిముల్లా , వెల్ఫేర్ సెక్రటరీ నాగూర్ , సెక్రెటరీ కరిమున్నిసా మరియు వార్డు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## డా.చదలవాడ సహకారంతో డాక్టర్ కోర్సు చదువుతున్న పుష్పారాణి



నరసరావుపేట.మార్చి 24. ప్రజాపాలన ప్రతినిధి : నరసరావుపేట మండలంలో పాలపాడు గ్రామానికి చెందిన ప్రత్తి పుష్పారాణి ప్రాధమిక విద్య నుండి విద్యలో రాణిస్తూ ప్రస్తుతం డాక్టర్ కోర్సు చదువుతున్నది.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో మంచి మార్కులు వచ్చాయి.ఇంటర్మీడియట్ లో బైపిసి కోర్సు చదివిన పుష్పారాణి నీట్ పరీక్ష వ్రాయగా మంచి ర్యాంకు వచ్చింది.పేదరికం కారణంగా మెడిసిన్ కోర్సు చదివేందుకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురయ్యాయి.విషయం తెలుసుకున్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పుష్పారాణి కుటుంబం గురించి తెలుసుకుని ఆమెను మెడిసిన్ కోర్సు చదివిస్తున్నారు.స్థానిక పట్టణంలో గల అమూల్య నర్సింగ్ హెూమ్ లో గురువారం ప్రత్తి పుష్పారాణికి మెడిసిన్ ద్వితీయ సంవత్సరం అభ్యసించేందుకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా పుష్పారాణి మాట్లాడుతూ పేదరికంలో ఉన్న తనను మెడిసిన్ కోర్సు చదివిస్తున్న డా.చదలవాడ అరవింద బాబు కి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.భవిష్యత్తులో తాను డాక్టర్ ని పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తానని అన్నారు.ఈ విధంగా పేద విద్యావంతురాలిని మెడిసిన్ కోర్స్ చదివిస్తున్న అరవిందబాబును హాస్పిటల్ యాజమాన్యం,వైద్య సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు,వైద్య సిబ్బంది ఉన్నారు.

## పెరిగిన ధరలపై సిపిఎం ఆందోళన




నరసాపురం, మార్చి 24 (ప్రజా పాలన ప్రతినిధి) :తరచూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై కక్ష కట్టినట్లు వ్యవహరిస్తోందని సి.పి.ఎం.(డెల్టా) జిల్లా కార్యదర్శి కవురు పెద్దిరాజు విమర్శించారు. గురువారం స్థానిక ఆదర్శనగర్ కాలనీలో పెరిగిన పెట్రోలు, డీజిల్, నిత్యావసరాల ధరలకు వ్యతిరేకంగా స్థానిక మహిళలు నినాదాలు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కవురు పెద్దిరాజు మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన ధరల భారంతో ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం పెంచిన ధరలతో వంటగ్యాస్ సిలిండర్ ధర వెయ్యి రూపాయలు, లీటర్ పెట్రోల్ రూ.115, డీజిల్ రూ..100 లకు చేరుకుందని ఆందోళన వ్యక్తంచేశారు.రాయితీ పెంచి నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వై.ఝాన్సీరాణి, సిహెచ్.రాజ్యలక్ష్మి, కొల్లాటి పుష్పకుమారి, సుధ, మహాలక్ష్మీ, బేబీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సుబాబుల రైతుల సమస్యకు త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలి: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



అమరావతి మార్చ్ 24 ప్రజాపాలన ప్రతినిధి: శాసన మండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని ప్రశ్నోత్తరాల సమయంలో సుబాబు ల్ రైతులపై గిట్టుబాటు ధరతదితర విషయాలపై మా ట్లాడారు.నందిగామ ,జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల్లో సుబాబుల రైతుల పరిస్థితి హీనంగా ఉందన్నారు. గ్రామాల్లో క్రిస్టియన్ల స్మశాన వాటికలకు ప్రభుత్వం స్థ లాన్ని కేటాయించాలన్నారు. సభలో టీడీపీ సభ్యు ల ను ఉద్దేశించి మాట్లాడుతూ వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారుగౌరవప్రదమైన సభలోసభ్యులందరూ హుందాగా నడుచుకోవాలన్నారుప్రజా సమస్యలను చర్చించి -పరిష్కరించే వేదికగా సభను నడపాలన్నా రు.

## సకల హంగులతో కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : పేద, సామాన్య ప్రజలందరూ అట్టహాసంగా పెండ్లి వేడుకలు జరుపుకునే విధంగా సెంట్రల్ నియోజకవర్గంలో కాపు కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. కళ్యాణ మండప నిర్మాణానికి సంబంధించి ఎల్బీఎస్ నగర్ లో గురువారం స్థల పరిశీలన చేశారు. ఇందులో భాగంగా కాపు కార్పోరేషన్ ఎండీ రేఖా రాణి, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజకుమారిలతో కలిసి పుచ్చలపల్లి సుందరయ్య ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న దాదాపు 1,750 గజాల ఖాళీ స్థలాల్ని పరిశీలించారు. సామాన్యులకు వివాహాది శుభకార్యాలు భారమైన ప్రస్తుత తరుణంలో.. కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవతో రూ. కోటి నిధులు మంజూరైనట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. ఈ మేరకు డిసెంబర్ 29, 2021 న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.165 విడుదల చేసినట్లు తెలిపారు. ఎల్బీఎస్ నగర్ లో ఈ నిధులతో కళ్యాణ మండపం నిర్మాణానికి చర్యలు తీసుకోబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు డిజైన్లు సిద్ధం చేయవలసిందిగా వీఎంసీ అధికారులకు సూచించారు. కాపు సామాజికవర్గ సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా మరోసారి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డీఈ గురునాథం, ఏఈ మౌనిమి, కార్పొరేటర్లు అలంపూరు విజయలక్ష్మి, జానారెడ్డి, నాయకులు అలంపూరు విజయ్, కె.వీరబాబు, బోరాబుజ్జి, ఎన్.శ్రీనివాస్, వీరంకి నాగేశ్వరరావు, వెంకట రామిరెడ్డి,ఎస్ కె మస్తాన్, హైమావతి, సావిత్రి, రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్ ఈ ఓ కి వినతిపత్రం



నందిగామ మార్చి 24 ప్రజాపాలన ప్రతినిధి:దేశ వ్యాప్త మార్చి28,29 తేదీల లో సమ్మె పిలుపులో భాగంగా నందిగామ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ విద్యాశాఖ అధి కారి బాలాజీ కి సిఐటియు నాయకులుసమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూమధ్యాహ్న భోజనం పథకం వ ర్కర్స్ హెల్పర్స్ కనీస వేతనాలు ఇవ్వాలనిపెండింగ్లో బకాయిలు వేతనాలు బిల్లులు వెంటనే చెల్లించి ప్రతి నెల వేతనాలు 5వ తేదీలోపు చెల్లించాలనిమధ్యా హ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ప్రైవేటు సంస్థలకు అప్పగించ రాదనిఉద్యోగ భద్రత కల్పిం చాలి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారుఈ కార్యక్ర మంలో లో లో మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూ ని యన్ నాయకులు ఆదూరి సుశీల కోయ నాగేంద్రం తాటి తులశమ్మ హనుమంతరావు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి అవగాహన ర్యాలీ లో పాల్గొన్న సామినేని వెంకటకృష్ణప్రసాద్



జగ్గయ్యపేట మార్చి 24 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా హాస్పిటల్ వారు నిర్వ హించిన ర్యాలీ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బా బు,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఊపిరితిత్తుల తీవ్రంగా ప్రభావితం చేసే బాక్టీరియా వ్యాధి గురించి అవగాహన కల్పించేందుకు ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని జరుపుకుంటారని, చర్మం నుంచి మెదడు వరకు ఏ భాగానికి అయిన ఈ రోగం సోకే ప్రమాదం ఉందని,భారతదేశంలో దీర్ఘకాలిక రో గాలలలో ప్రధానమైనది క్షయవ్యాధని,ప్రపంచ వ్యా ప్తంగా ఈవ్యాధి వల్ల లక్షల మంది ప్రాణాలను కోల్పో వడం జరుగుతుంది అని,ఒక 2012 ఏడాది లోనే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 86 లక్షల మంది ఈ రోగి బారిన పడగా అందులో 13 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు అని ఇంత భయంకరమైన వ్యాధి పట్ల అవగాహన ఉండాలని ప్రభుత్వాలు మార్చి 24 తేదీన వరల్డ్ ట్యూబర్ క్యూలోసిస్ డే గా నిర్వహించడం జ రుగుతుందని,టిబీ ని తగిన వైద్యం ద్వారా నివారిం చుకోవచ్చు అని,టిబీ గాలి ద్వారా ఒకరినుండి మరొక రికి సోకే ప్రమాదం ఉందని అందుకే జాగ్రత్తగా ఉండా లని,చాలా వరకు టిబీ వ్యాధి పట్ల ప్రస్తుతం అవగా హన ఏర్పాడడం వల్ల ఈ వ్యాధి ప్రభావం చాలా వ రకు తగ్గిందని దీని మరింత తగ్గించి ఆసలు ఈ వ్యా ధి లేకుండా చేయడానికి కృషి చేయాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ తు మ్మ ల ప్రభాకర్,మున్సిపల్ కౌన్సిలర్ పందుల రోశయ్య ,హాస్పిటల్ కమిటీ సభ్యులు కఠరి హరిబాబు,వైసీపీ నాయకులు దువ్వాల రామకృష్ణ,ఖాజా,హాస్పిటల్ సూపర్డెంట్ విజయలక్ష్మి,హాస్పిటల్ డాక్టర్ ఇందిరా, డాక్టర్ ప్రవీణ్, విజయ్ రామన్,హాస్పిటల్ సి బ్బం ది ,తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై వ్యాసరచనపై పోటీలు నిర్వహించిన ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది



నందిగామ మార్చి 24 ప్రజా పాలన ప్రతినిధి: ప్రపంచ టి.బి డే సందర్భంగా ర్యాలీ మరియు స్థానిక జెడ్. పి.హెచ్ ఎస్ స్కూల్ నందు ,పిల్లలకు టి.బి. వ్యాధి పట్ల అవగాహన కొరకు వ్యాసరచన , వకృత్వ పో టీలు నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో భా గంగా, ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సీతారా వమ్మ, హాస్పిటల్ కమిటీ చైర్మన్ జి. సాంబశివరా వు, పి.పి. యూనిట్ వైద్యాధికారి టి.రవి సూపర్వైజర్ లు శ్యామ్, నాగేశ్వరావు ఎల్లమందయ్య, సరోజినీ, సైదా భి రాజశేఖర్ ప్రియాంక మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులమూడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 25, మార్చి 2022


## బలమైన బంధం!

భారత, జపాన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు ఏడు పదుల వసంతాల వేళ ఇది. ఈ సందర్భంలో జపనీస్ ప్రధానమంత్రి ఫ్యుమియో కిషీదా భారత సందర్శన పలు కారణాల రీత్యా కీలకమైనది. గత ఏడాది అక్టోబర్‌లో ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఆయన పర్యటించిన తొలి దేశం మనదే. ఢిల్లీతో ద్వైపాక్షిక సంబంధాలకు టోక్యో ఇస్తున్న ప్రాధాన్యానికి ఇది ఓ తార్కాణం. రెండు దేశాల మధ్య ఏటా జరిగే వార్షిక శిఖరాగ్ర సమావేశాలు మూడేళ్ళుగా సాధ్యం కాలేదు. కోవిడ్ కారణంగా గత రెండేళ్ళు సమావేశాలు కుదరలేదు. అంతకు ముందు 2019లో భారత పౌరసత్వ చట్టంలో సవరణలపై నిరసనలతో అప్పటి ప్రధాని షింజో ఆబేతో సమావేశం రద్దయింది. చివరకు ఇన్నేళ్ళ తర్వాత జరగడంతో తాజా సమావేశానికి అంత ప్రత్యేకత. వర్తమాన భౌగోళిక రాజకీయ సంక్షోభ పరిస్థితులు సైతం ఏమవుతుందనే ఆసక్తిని పెంచాయి. భారత, జపాన్‌ల మైత్రీ బంధ పునరుద్ఘాటనలో ఇది కీలక ఘట్టం అంటున్నది అందుకే! ఏడు దశకాలుగా ద్వైపాక్షిక సంబంధాలున్నప్పటికీ, కారణాలు ఏమైనా వివిధ రంగాల్లో రెండు దేశాలూ ఇప్పటికీ అవ్వాల్సినంత సన్నిహితం కాలేకపోయాయి. 2006 నుంచి మరింత లోతైన సంబంధాలతో పరిస్థితి మారుతూ వచ్చింది. అప్పట్లో మన రెండు దేశాలూ 'వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని' ఏర్పాటు చేసుకున్నాయి. అప్పటి నుంచి వాణిజ్యం, సైనిక విన్యాసాలు, నియమానుసారమైన సముద్ర జల వ్యవస్థ లాంటి వాటిలో రెండూ బాగా దగ్గరయ్యాయి. జపాన్ ప్రధాని తాజా పర్యటన రెండు దేశాల మధ్య ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాల సాన్నిహిత్యాన్ని మరోసారి చాటిచెప్పింది. 2014 నాటి పెట్టుబడుల ప్రోత్సాహక భాగస్వామ్యం కింద అనుకున్న 3.5 లక్షల కోట్ల జపనీస్ యెన్‌ల లక్ష్యాన్ని జపాన్ నిలబెట్టుకోవడం విశేషం. ఇక ఇప్పుడు 5 లక్షల కోట్ల జపనీస్ యెన్‌ల మేరకు పెట్టుబడులు పెట్టనుంది. అంటే, జపాన్ ప్రభుత్వం, జపనీస్ సంస్థలు నేటికీ తమ పెట్టుబడులకు భారత్ స్వర్గధామమని చెప్పకనే చెబుతున్నాయన్న మాట. చైనా ప్రాబల్యం పెరుగుతున్న ప్రస్తుత సమయంలో మరింత క్రియాశీలంగా కలసి పనిచేయ డానికి ఉన్న అవకాశాలను ఆసియాలోని రెండవ, మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు రెండూ గుర్తిస్తు న్నాయి. డిజిటల్ సెక్యూరిటీ, హరిత సాంకేతిక పరిజ్ఞానాల్లోనూ సహకరించు కోవాలని నిశ్చయించు కున్నాయి. జపాన్ ప్రధాని తాజా పర్యటనలో వెలువడ్డ సంయుక్త ప్రకటనలు అందుకు తగ్గట్టే ఉన్నాయి. వ్యూహాత్మకంగానూ ముందడుగు కనిపించింది. భారత భూభాగంపై పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాద దాడులను సంయుక్త ప్రకటన ఖండించింది. అలాగే, అఫ్గానిస్తాన్‌లో శాంతి, సుస్థిరతలకై కలసి పనిచేయడానికి కంకణబద్ధులమై ఉన్నట్టు రెండు దేశాలూ మరోసారి నొక్కిచెప్పాయి. ఇటీవల కొద్దివారాలుగా ఉక్రెయిన్ సంక్షోభంతో పాశ్చాత్య ప్రపంచం, జపాన్‌తో సహా దాని మిత్రపక్షాలు భారత వైఖరిని నిశితంగా గమనిస్తున్నాయి. కర్ర విరగకుండా, పాము చావకుండా ఈ సంక్షోభం విషయంలో భారత్ అనుసరిస్తున్న వైఖరి పట్ల పాశ్చాత్య దేశాల్లో సహజంగానే అసంతృప్తి స్వరాలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లోనూ భిన్నమైన వైఖరితో ఉన్న మిత్రదేశంతో భారత సమా వేశం ఆసక్తికరమే. అయితే, ఉక్రెయిన్‌లో తాజా పరిణామాలు ఏమైనప్పటికీ చైనా వైఖరికి భిన్నంగా భారత, జపాన్‌లు కలసికట్టుగా నిలవడం విశేషం. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని జపాన్ ప్రధాని ఖండించగా, భారత్ చర్చలు, శాంతి మంత్రం పఠించింది. వ్యక్తిగత వ్యూహాత్మక అవసరాలకు తగ్గట్టుగా రెండు దేశాలు స్వతంత్ర వైఖరులను అవలంబిస్తూనే, ఐక్యంగా నిలబడడం గమనార్హం. ఇరుదేశాల మధ్య ఈ విషయంలో అభిప్రాయ భేదాలున్నాయనే చర్చ జరుగుతున్న సందర్భంలో సంయుక్త ప్రకటన దానికి స్వస్తి పలికింది. ఉక్రెయిన్ లాంటి అంశాలపై పరస్పర భిన్న వైఖరులు ఉన్నప్పటికీ, చాలామంది ఆశించినదానికి భిన్నంగా మిత్ర దేశాలు ఇలా ఎప్పటిలానే దౌత్యం కొనసాగిస్తాయనే సంకేతాలు రావడం భారత్‌కు పెద్ద సాంత్వన. ఇన్నేళ్ళుగా అల్లుకున్న స్నేహలతకు దక్కిన సాఫల్యం. మయన్మార్‌లో గత ఏడాది సైనిక కుట్రతో వచ్చిపడ్డ సంక్షోభం విషయంలోనూ పాశ్చాత్య ప్రపంచానికి భిన్నంగా రెండు దేశాల స్పందన జాగరూక ధోరణిలో సాగింది. దౌత్య ప్రయత్నాలు, సంక్షోభానికి రాజకీయ పరిష్కారమే శరణ్యమని పేర్కొనడం విశేషం. ఐరాస భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం కోసం మునుపటి లానే పరస్పరం సహకరించుకోవ డానికే కట్టుబడినట్టు తెలిపాయి. ఇండో పసిఫిక్‌లో చైనా దూకుడు వైఖరినీ చర్చించాయి. అయితే, ఈ తాజా సమావేశంలో ఒకటి రెండు అసంతృప్తులు లేకపోలేదు. ఆఫ్రికాలో మౌలిక వసతుల కల్పనకు ఉద్దేశించిన భారత జపనీస్ సంయుక్త ప్రయత్నం 'ఆసియా ఆఫ్రికా గ్రోత్ కారిడార్' (ఆగ్)పై చర్చించలేదు. అలాగే, 2011లో సంతకాలు చేసుకున్న 'సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం' (సీఈపీఏ)ను పరిస్థితులకు తగ్గట్టు మార్చుకోవడంలోనూ పెద్దగా పురోగతి కనిపించలేదు. నిజానికి, ఆ ఒప్పందంతో ఢిల్లీ, టోక్యోల వాణిజ్య బంధాన్ని పెంచుకోవడం అవసరం. ఏమైనా, కిషీదా భారత సందర్శనతో పాత స్నేహం బలపడిందనే చెప్పాలి. ఈ సౌహార్దం పురోగమించాలి. రానున్న రోజుల్లో రెండు దేశాల మధ్య మంత్రిత్వ స్థాయి సమావేశంలోనూ పరస్పర సహకారం వెల్లివిరియాలి. ఇలా ఆసియా ఖండంలోని ఈ ప్రాంతంలో మరో సన్నిహిత మిత్రుడు భారత్‌కు సైదోడు కావడం దీర్ఘకాలిక ప్రయోజనాల రీత్యా ఎప్పటికైనా అవసరమే మరి!

## వాల్మీకి బోయలు ఉద్యమ జెండా పట్టాలి!




ఈదేశ మూలవాసులలో ఒక తెగ వాల్మీకి బోయలు. ఈ దేశానికి రాజైన రాముని చరిత్రను, విశిష్ట సంస్కృతిని తర్వాతి తరాలకు అందించిన చరిత్ర బోయలది. ఆకలి కోసమే మనుషులతోను, క్రూరమృగాలతోను పోరాటం చేసిన జాతి. బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా బానిస సంకెళ్ల విముక్తి కోసం స్వాతంత్ర్య ఉద్యమాల్లో పాల్గొని ఎందరినో అమరులుగా అర్పించుకున్న జాతి. అప్పుడు వారు ఒక గిరిజన తెగగా ఉన్నారు. ఇప్పటికీ వారి ఆచార, సాంస్కృతిక, సాంప్రదాయాలు ఆదివాసుల సంప్రదాయాలకు దగ్గరగా ఉంటాయి. వీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో పాలకులుగా బోయ కొట్టాలనే రాజ్యాలను పరిపాలించారు. స్వతంత్ర భారత మొదటి ప్రభుత్వ పరిపాలన కాలంలో కూడా ఎస్టీలుగా ఉన్న వాల్మీకి బోయలను తర్వాత బీసీ 'ఏ'లోకి మార్చారు. అది ఎలా జరిగింది, ఎప్పుడు జరిగింది అనేది ఒక రాజకీయ క్రీడ. దాని ఫలితంగా నేడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వారి అస్తిత్వానికి, విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సమానత్వానికి పెను సవాలు ఎదురవుతున్నది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల్లో ఒక్కోరకంగా రిజర్వేషన్లను పొందుతున్నరు వాల్మీకి బోయలు. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్?లో వాల్మీకి బోయలు ఎస్సీలలో అత్యధిక జనాభాగా ఉన్నారు. ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల్లో ఎస్సీలుగా, ఎస్టీలుగా, ఆదివాసీలుగా, అత్యంత వెనుకబడిన జాతులుగా విభజించబడ్డారు. దక్షిణ భారతదేశంలో కర్ణాటక, ఒరిస్సా, తమిళనాడు ఇతర రాష్ట్రాలలో ఎస్టీలుగా, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులుగా కొనసాగుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో వాల్మీకి బోయలు కొందరు మౌలిక వసతులు ఉండని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించలేక, విద్యకూ వైద్యానికీ ఉపాధికీ వ్యాపారానికీ రవాణాకూ సాంకేతికతకూ దూరంగా ఉండలేక మైదాన ప్రాంతాలకు మారారు. ఇటీవలి కాలంలో ప్రభుత్వాలు పెద్దపెద్ద ప్రాజెక్టుల, బడా కంపెనీల పేరుతో వేల ఎకరాల అడవులను ధ్వంసం చేసి పెట్టుబడిదారులకు కట్టబెట్టడం కూడా దీనికి కారణమైంది. వారు తమ పిల్లల భవిష్యత్తు కోసం, మంచి జీవన విధానం కోసం ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చి మైదాన ప్రాంతంలో జీవిస్తున్నారు. అదే కారణంతో వారిని బీసీ 'ఏ'గా గుర్తించి ఎస్టీ రిజర్వేషన్ ద్వారా పొందే అన్ని అవకాశాలకూ వారిని దూరం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు రోజురోజుకు తమ ఉనికిని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. దాంతో బోయలు అప్రమత్తమై చిరకాల కోరిక అయిన ఎస్టీ రిజర్వేషన్‌ను సాధించాలన్న పట్టుదలతో దశాబ్దాలుగా అడపాదడపా ఉద్యమాలు, వినతులు చేస్తూనే ఉన్నారు. అన్ని పార్టీల రాజకీయ నాయకులకు మొరపెట్టుకుంటున్నారు. అయినా వారి విన్నపాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయి. ఎలాంటి కులవృత్తి లేని వాల్మీకి బోయలను ఎస్టీలో కలిపి తీరుతాం అని తెలంగాణ రాక ముందు, వచ్చిన తర్వాతా టీఆర్ఎస్ ప్రభుత్వం గద్వాల గడ్డపై హామీ ఇవ్వటంతో బోయలు సంబరపడి ఆ పార్టీకి ఓట్లు వేశారు. తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం తాము అసెంబ్లీలో బిల్లు పెట్టి ముస్లిం రిజర్వేషన్లతో పాటు కలిపి ఒకే బిల్లుగా కేంద్ర ప్రభుత్వానికి పంపామని చెప్పింది. కానీ అటు కేంద్ర ప్రభుత్వం మాత్రం మాకు పంపలేదని, మళ్లీ ఒకసారి విడిగా బిల్లు పాస్ చేసి పంపమని చెప్పింది. అప్పటి గవర్నర్ నరసింహన్ ప్రసంగంలో కూడా ఎస్టీ రిజర్వేషన్ల ప్రస్తావన వచ్చింది. తర్వాత అది అలా మరుగునపడిపోయి చాలా కాలం అయిపోయింది. ఇప్పుడు వనపర్తి బహిరంగ సభలోను కేసీఆర్ వాల్మీకుల రిజర్వేషన్లపైన మాట్లాడారు. కానీ వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వేషన్ ఇచ్చి తీరుతాం అని కచ్చితంగా చెప్పలేదు. ఆయన ప్రసంగమంతా దాటవేత ధోరణిలో ఉంది. అటు మెజార్టీ జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకునే పరిస్థితిలో లేదు. దీంతో వాల్మీకి బోయల రిజర్వేషన్లు పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా ఉంది.రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వాల్మీకి బోయలు ఎస్టీ రిజర్వేషన్ లేకపోవటం వల్ల విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో అనేక అవకాశాలను కోల్పోయారు. ఈ రంగాల్లో మొత్తం కలిపితే వారు పొందిన అవకాశాలు మైనస్ శాతంలో ఉన్నాయి. ఈ కోల్పోయిన ఎస్టీ రిజర్వేషన్?ను సాధించలేకపోవటానికి వాల్మీకి బోయల అనైక్యతే, బలహీనతే ప్రధాన కారణంగా కనిపిస్తుంది, దాన్ని వివిధ రాజకీయ పార్టీలు అవకాశంగా వాడుకుంటున్నాయి. ఉదాహరణకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు నాలుగు లక్షల వాల్మీకి బోయ జనాభా ఉంటుంది. దాదాపు ఎనిమిది నియోజకవర్గాలలో బోయల ప్రభావం గెలుపు ఓటములపై అత్యంత బలంగా ఉంటుంది. ఆయా నియోజకవర్గాల్లో వీరు ఎటువైపు ఉంటే అటు గెలిచే అవకాశం ఉంది. అయినా సరే ఏ పార్టీ కూడా బోయలను ఎస్టీల్లో చేర్చడానికి జరుగుతున్న పోరాటాలకు మనస్ఫూర్తిగా మద్దతు ఇవ్వడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ బోయల ప్రభావం చాలా బలంగా దాదాపు 70 లక్షల జనాభాతో ఉంది. కానీ ఆ ప్రభుత్వమూ వారి అభివృద్ధిని కోరుకోవడం లేదు. ఎస్టీ రిజర్వేషన్?కు మద్దతు ఇవ్వకుండా రాయలసీమలో ఫ్యాక్షనిస్టులు బోయలను బలిపశువులు చేశారు. వివిధ పార్టీలు వారిని జెండాలు మోసే బానిసలుగా ఉపయోగించుకుంటున్నాయి.ప్రస్తుతం బోయ కులానికి చెందిన మేధావులను, ప్రొఫెసర్లను, పరిశోధక విద్యావంతులను, అన్ని పార్టీల రాజకీయ నాయకులను, కుల సంఘాల పెద్దలను, యువతీ యువకులను... ఇలా అందరినీ కలుపుకొని ఒక సమగ్రమైన ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉంది. ఎస్టీ రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం చేయడానికి ఇదే సరైన తరుణమని వాల్మీకి బోయలు భావిస్తున్నారు. ఆదివాసీలు ఎస్టీలతో సమానంగా రిజర్వేషన్ కోరుతున్నాం గనుక అందుకు చిహ్నంగా ఆకుపచ్చ జెండాను చేపట్టాలని కోరుతున్నాను. ఆకుపచ్చ జెండానే ఎందుకు ఉండాలని సందేహం రావచ్చు. ఏజెన్సీ ప్రాంతాలలో, అడవులలో స్వచ్ఛమైన కొండలు గుట్టల ప్రాంతంలో నివసించే తెగలకు ఆకుపచ్చ జెండా సరైన చిహ్నం. ఆదివాసి తెగలలో వాల్మీకి బోయ జాతి కూడా ఒకటి కనుక ఆకుపచ్చ జెండాను పట్టి ఉద్యమ సమర శంఖం పూరించాలని కోరుతున్నాను.

## దూరాల్ని మరింత పెంచే 'కశ్మీర్ ఫైల్స్'

యూపీఎన్నికల్లో ఏయే అంశాలను ప్రామాణికంగా చేసుకొని ప్రచారం చేశారో 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా అవే అంశాలతో ముందుకెళ్లాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యోచిస్తోంది. తాజా పరిణామాలు, సంకేతాలు దీనికి నిదర్శనం. యూపీలో 80:20 మధ్య పోటీగా ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేశారు. అంటే 80శాతంగా ఉన్న మెజారిటీ వర్గానికి, 20 శాతంగా ఉన్న మైనారిటీలకు మధ్య ఈ ఎన్నికలు జరుగనున్నాయని సంకేతాలు ఇచ్చారు. పెరిగిన గ్యాస్, ఇంధన ధరలు, నిరుద్యోగం, కార్పొరేట్లకు దేశ ఆర్థిక వ్యవస్థను కట్టబెట్టడం, దళితులపై అత్యాచారాలు, కరోనా కట్టడిలో వైఫల్యం, గంగానదిలో శవాలు, వ్యవసాయ చట్టాలు, కేంద్రమంత్రి కుమారుడు రైతులను వాహనంతో తొక్కిన సంఘటన... ఇవేవీ యూపీ ప్రజలకు గుర్తుకు రాలేదు. ఫలితంగా ఆ ఎన్నికల్లో యోగి ప్రభుత్వం అనూహ్య విజయాన్ని దక్కించుకుంది. విపక్షాలకు ఓటు వేస్తే కేరళ, కశ్మీర్, బెంగాల్‌లాగా రాష్ట్రం మారుతుందని యోగి ప్రచారం చేశారు. ఇక తాజాగా 2024 ఎన్నికల్లో ఏయే అంశాలు ప్రధాన ప్రచారాంశాలుగా ఉంటాయో తేలిపోయింది. కశ్మీరీ పండిట్ల గాయాలను సజీవంగా ఉంచేలా తాజాగా కశ్మీరీ పండిట్లపై జరిగిన ఊచకోత ఆధారంగా, అవాస్తవికతలను జోడించి, విద్వేషానికి ఊతమిచ్చేలా తీసిన 'కశ్మీర్ ఫైల్స్' చిత్రంపై బీజేపీ ఆశలు పెట్టుకుంది. ఆ చిత్రానికి ప్రధానమంత్రితో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రచారం చేశారు. అంతేగాక రాయితీలను క్యూలు కట్టి ప్రకటించారు. వాస్తవాలు మరోలా ఉన్నప్పటికీ ఇవేవీ పట్టించుకునే పరిస్థితుల్లో సమాజం లేదు. వివేక్ అగ్నిహోత్రి లెక్కల ప్రకారం 1990లో జరిగిన మిలిటెన్సీ చర్యల వల్ల నాలుగు వేల మంది కశ్మీరీ పండిట్లు చనిపోయారు. కశ్మీరీ పండిట్ల సంఘర్షణ సమితి మాత్రం 650మంది చనిపోయినట్టు చెబుతోంది. ఇక 1991లో ఆరెస్సెస్ రాసిన 'జెనిసైడ్ ఆఫ్ హిందూస్ ఇన్ కశ్మీర్' పుస్తకం ఈ సంఖ్యను 600గా చెబుతోంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ లెక్కల్లో 219మంది అని ఉంది. సమాచార హక్కు చట్టం కింద హర్యానాకు చెందిన పీపీ కపూర్ వివరణ కోరగా, శ్రీనగర్ పోలీసులు 89 మంది మాత్రమే అని జవాబిచ్చారు. ఆ తర్వాత చనిపోయిన పౌరుల సంఖ్య 1635. అయితే వీరిలో ముస్లింలతో పాటు సిక్కులు అధికంగా ఉన్నారు. మిలిటెంట్లు తమకు సహకరించలేదనే కారణంతో 15వేల మందికి పైగా ముస్లింలను చంపేశారని అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. వాస్తవానికి ఈ సంఘటలన్నీ కేంద్రంలో బీజేపీ మద్దతుతో నడుస్తున్న వీపీ సింగ్ ప్రభుత్వం ఉండగా జరిగినవే. 1990లో కశ్మీరీ పండిట్లపై ఊచకోత జరిగిన సమయంలో కేంద్రంలో వీపీ సింగ్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ ప్రభుత్వానికి బీజేపీ సమర్థన ఉంది. ఇక జమ్మూకశ్మీర్ గవర్నరుగా బీజేపీ నాయకుడు జగ్‌మోహన్ ఉన్నారు. అయితే ఊచకోత సమయంలో ఆ రాష్ట్రంలో ఫారూఖ్ అబ్దుల్లా ప్రభుత్వం అధికారంలో ఉందని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందనే ప్రచారాన్ని ఈ సినిమా చేసింది. మృతుల సంఖ్య ఎంత అనేది అప్రస్తుతం. ప్రతీ ప్రాణం విలువైనదే. అయితే ఆ ప్రాణాలను ఎన్నికల ప్రచారాలుగా మలుచుకోవడం బాధాకరం. గుజరాత్‌లో రెండు వేల మంది ముస్లింల ఉచకోత తర్వాతే ప్రధానమంత్రి అభ్యర్థిగా మోదీ ప్రచారంలోకి వచ్చారు. 85 శాతంగా ఉన్న మెజారిటీ వర్గానికి 15శాతంగా ఉన్న మైనారిటీలు ప్రమాదంగా మారారనే ప్రచారాన్ని సంఘ్‌పరివార్ శక్తులు బలంగా చేస్తున్నాయి. ఆ కారణంగానే దేశంలో ఎన్నికల ఫలితాలు ఈ విధంగా వెలువడుతున్నాయి. ఈ ప్రచారాన్ని తిప్పికొట్టనంతవరకు ఫలితాలు ఇదే విధంగా వస్తాయి.తాజాగా విడుదలైన ఈ చిత్రం దేశంలో మైనార్టీలపై మత విద్వేషాన్ని పెంచేలా చేసింది. పండిట్లపై, కశ్మీరీ ప్రజలపై జరిగిన గాయాలను చెరపకపోగా, మరింత పచ్చిగా మార్చింది. ఇక కశ్మీరు లోయలోకి వెళ్లిపోవాలని, తమ ఇళ్లలో మళ్లీ తాము నివాసం ఉండాలని కలలు కంటున్న పండిట్ల ఆశలపై నీళ్లు చల్లేలా ఉంది ఈ సినిమా. దేశవ్యాప్తంగా సినిమా ప్రదర్శితమవుతున్న థియేటర్లలో పరిస్థితిని గమనిస్తే మతవిద్వేషాలు పెరగటం కనిపిస్తోంది. సినిమా ప్రదర్శన మధ్యలోనూ, ప్రదర్శన తర్వాతా మతపరమైన మైనారిటీలను ఊచకోత కోయాలని వినిపిస్తున్న పిలుపులు ఆందోళన కలిగిస్తున్నాయి. కశ్మీరు పండిట్లపై ఆ ప్రాంతంలోని ముస్లింల సహకారంతోనే ఊచకోత జరిగిందని సినిమా ప్రచారం చేసింది. ప్రముఖ చరిత్రకారుడు అశోక్‌కుమార్ పాండే తెలిపిన వివరాల ప్రకారం కశ్మీరు పండిట్లకు రక్షణ కల్పించడానికి ముస్లింలు ప్రయత్నాలు చేశారని, 98శాతంగా ఉన్న ముస్లింలు 2 శాతంగా ఉన్న కశ్మీరీ పండిట్లను ఊచకోతకు ప్రేరేపిస్తే పరిస్థితి ఇలా ఉండేదా అని ఆయన ప్రశ్నిస్తున్నారు. కశ్మీరీ పండిట్లకు ఆశ్రయం కల్పించే ముస్లింల పట్ల కఠినంగా చర్యలు ఉంటాయని అప్పటి ఉగ్రవాదుల హెచ్చరికలకు కొందరు ముస్లింలు మూల్యం కూడా చెల్లించారు. అంతే కాకుండా భారత్ వైపు ఉండాలనే ముస్లింలను కూడా ఉగ్రవాదులు ఊచకోత కోశారు.కశ్మీర్‌లో దిగజారిన ఈ పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నాలేవీ 1990లో కేంద్రంలో ఉన్న ప్రభుత్వం తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పైపెచ్చు పరిస్థితి మరింత దిగజారే వాతావరణాన్ని కల్పించారని విమర్శలు ఉన్నాయి. కశ్మీరు పండిట్లంతా ప్రాంతాన్ని వదిలివెళ్లేలా అప్పటి కేంద్రప్రభుత్వం విధానాలు ఉపకరించాయని తెలుస్తోంది. ఉగ్రవాదుల చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారికి కేంద్రం అండగా లేదని విమర్శలున్నాయి. ఆ రోజుల్లో జరిగిన ఒక సంఘటనను పరిశీలిస్తే కశ్మీరులో 1990 మే 21న మౌల్వీ మీర్వాయిస్ ఫారూఖ్‌పై ఆయన ఇంట్లోనే హిజ్బూల్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఇద్దరు కాల్పులు జరిపారు. ఆస్పత్రికి తరలించే క్రమంలో మీర్వాయిస్ చనిపోయారు. మృతదేహాన్ని ఆస్పత్రి నుంచి ఇంటికి తీసుకెళుతుండగా, వేలాదిమందితో శవయాత్ర జరిగింది. మౌల్వీ మృతదేహంపై ఉంచడానికి ఒక పుష్పగుచ్ఛాన్ని నివాళిగా పంపాలని అప్పట్లో గవర్నరు సలహాదారుగా ఉన్న ఆర్‌పీ ఠక్కర్ ఇచ్చిన సలహాను గవర్నర్ జగ్‌మోహన్ తిరస్కరించారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించి శవయాత్ర చేస్తున్నారని యాత్రపై కాల్పులు జరగ్గా, అధికారిక లెక్కల ప్రకారం 27మంది, పత్రికా కథనాల ప్రకారం 100మందికి పైగా ముస్లింలు చనిపోయారని బీబీసీ కథనం వెల్లడించింది. మౌల్వీ హత్యను ఉగ్రవాదులకు వ్యతిరేకంగా, భారత్‌కు అనుకూలంగా మార్చుకునే వ్యూహాన్ని కూడా గవర్నర్ జగ్‌మోహన్ అమలు చేయకపోవటంతో, మౌల్వీ శవయాత్రపై కాల్పుల సంఘటన ఉగ్రవాద సంఘటనలకు బలాన్ని ఇచ్చింది. ఆ తర్వాత జరిగిన పలు పరిణామాలు కూడా కేంద్రంలోని బీజేపీ మద్దతుతో ఉన్న ప్రభుత్వాల విధానాలే కారణం. కేంద్రమంత్రిగా ఉన్న ముఫ్తీ మహ్మద్ సయీద్ కూతురిని ఉగ్రవాదులు కిడ్నాప్ చేసి, భారతదేశం చెరలో ఉన్న ఉగ్రవాదులను విడిపించాలని డిమాండు చేయగా, కూతురి కోసం ఉగ్రవాదులను కూడా విడిచిపెట్టడాన్ని అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఫారూఖ్ అబ్దుల్లా తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే ఫారూఖ్ అబ్దుల్లాను పాకిస్థాన్ అనుకూలుడిగా, అధికారంలో లేకున్నా ఆయన హయాంలో ఊచకోత జరిగిందనే సంకేతాలను ఈ సినిమా ఇచ్చింది. నిజానికి కేంద్రంలో అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు గడుస్తున్నా కశ్మీరీ పండిట్లను ప్రధాన స్రవంతిలోకి తెచ్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేయలేదనే విమర్శలే ఉన్నాయి. కశ్మీరీ పండిట్ల కోసం యూపీఏ హయాంలో రూ.1600కోట్ల ప్యాకేజీ అమలు జరిగింది.

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి మార్చి 24:క్షయ వ్యాధి నిర్వహణ దినం సందర్భంగా గుడివాడ కైకాల కళామందిర్ నందు క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమమును టీవీ యూనిట్ గుడివాడ వారి ఇ సారథ్యంలో డాక్టర్ దేవి పీపీ యూనిట్ డాక్టర్ డాక్టర్ సతీష్ కుమార్ అధ్యక్షత వహించారు శ్రీమతి ఇందిరా దేవి మాట్లాడుతూ టీవీ గురించి ఏ విధంగా వస్తుంది ఏవిధంగా నివారించుకోవాలో అలాగే డాక్టర్ సతీష్ కుమార్ టీబీ వ్యాధి గురించి కూలంకుషంగా ఆరోగ్య కార్యకర్తలు ఆశ వాలంటీర్లకు వివరించారూ ఈ కార్యక్రమమునకు డాక్టర్ నాగమల్లేశ్వరరావు డిప్యూటీ పారామెడికల్ అసోసియేషన్ డిఫరెంట్ డిపార్ట్మెంట్ ఎం ఆరోగ్యం సురేష్ కుమార్ శ్రీరామ్ పి.బి సూపర్వైజర్, పి ఆంజనేయ రెడ్డి ఎస్ ఎల్ టి ఎస్ యం వి సాంబశివరావు టి బి ఎల్ టి కె. సురేష్ శ్రీమతి వి సిలీనా, అంకిత కోఆర్డినేటర్ అరుణ్ తదితర సభ్యులు హెచ్.ఐ.వి డిపార్ట్మెంట్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ వాలంటీర్లు పాల్గొన్నారు అనంతరం భారీ ర్యాలీ జరిగినది..

## క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




పి గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి :క్షయు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి నల్లి నితీష్ కుమార్ సూచించారు. ఈ మేరకు పి. గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నితీష్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా వెంటనే నివారించవచ్చునని తెలిపారు. విద్యార్థులు క్షయ వ్యాధి నివారణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిఎస్వీ ప్రసాద్, స్కూల్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ గూటం శ్రీను, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భీమాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## రైలులో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 24:గుడివాడ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది చేసిన ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి.అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గుడివాడ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది గురువారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ అగ్నిమాపక శాఖ కార్యాలయ సిబ్బంది నిర్వహించిన ప్రదర్శనలు రైల్వే శాఖ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందిని ఆకట్టుకున్నాయి. మాక్ డ్రిల్ లో భాగంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గుడివాడ అగ్నిమాపక సిబ్బంది కళ్లకు కట్టినట్లు ఈ ప్రదర్శనలు నిర్వహించారు. రైల్వే శాఖలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గుడివాడ అగ్నిమాపక శాఖ సిబ్బంది నిర్వహించిన మాక్ డ్రిల్ తమకు ఎంతో ఉపయోగపడుతుందని గుడివాడ రైల్వే జంక్షన్ మేనేజర్ రవి కిషోర్ తెలియజేశారు. అగ్ని ప్రమాదాలకు కారణం అయ్యే వస్తువులను ప్రయాణికులు ఎవరు తీసుకు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రైల్వే స్టేషన్ ఆర్పిఎఫ్ సిబ్బంది, కమర్షియల్, ఇంజనీరింగ్ మరియు ఆపరేషన్స్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ హయాంలో దళితులకు తీరని అన్యాయం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 24:వైసిపి ప్రభుత్వ హయాం లో దళితులకు తీరని అన్యాయం జరుగుతోందని గుడివాడ దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు.ఎస్సీ ఎస్టీ సబ్ప్లాన్ నిధులు మంజూరు చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పేద ఎస్సీలకు అందించే 15 పథకాలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తూ గుడివాడ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీను కుమార్కు దళిత సంఘాల నాయకులు వినతి పత్రం అందించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీలకు అనేక 15 పథకాలు నిలిచిపోవడం జరిగిందని, నిలిచిపోయిన పథకాలను పునరుద్ధరించి ఎస్సీల అభివృద్ధికి కృషి చేయాలని దళిత సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. గుడివాడ పట్టణం లో నిధులు లేక నిలిచిపోయిన అంబేద్కర్ భవన్ మరియు బాబు జగజీవన్ రావు భవన్ కు నిధులు మంజూరు, క్రైస్తవుల స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పొంగులేటి జయరాజ్, కంచర్ల సుధాకర్, వాసే మురళి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై విస్తృతమైన అవగాహన, ప్రచారం అవసరం: మంత్రి పేర్ని నాని



మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : క్షయ వ్యాధిపై విస్తృతమైన అవగాహన, ప్రచారం అవసరం ఎంతైనా ఉందని, ప్రజల్లో వచ్చే మార్పు వల్లే దీన్ని అరికట్టగలమని, చికిత్స మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని రాష్ట్ర రవాణా ,సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన శాసనసభ సమావేశాలకు ఉదయం 7:30 గంటల సమయంలో హడావిడిగా తాడేపల్లి ప్రయాణమవుతూ, తన కార్యాలయంకు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు తెలుసుకొన్నారు. తొలుత కృష్ణాజిల్లా క్షయవ్యాధి నివారణ సంస్థకు సంబంధించి మచిలీపట్నం టీ బి యూనిట్ సిబ్బంది మంత్రి పేర్ని నానిని కలిశారు. మార్చి 24 వ తేదీ ( నేడు ) ' వరల్డ్ టీబి డే ' అని ఈ సందర్భంగా క్షయ వ్యాధి నిర్మూలనపై గురువారం మచిలీపట్నం ప్రధాన వీధులలో ఆరోగ్య కార్యకర్తలు , నర్సింగ్ విద్యార్థినీలతో ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. ఆ ర్యాలీకి సంబంధించిన బ్యానర్ మంత్రి చేత ఆవిష్కరింపచేశారు. జిల్లావ్యాప్తంగా 21 టీ బి యూనిట్ల పరిధిలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారిణి డాక్టర్ జి. జి. జె. నాగలక్ష్మి తెలిపారు. అనంతరం టీ బి హెల్త్ విజిటర్ కె. వి. ఎన్. సుధాకర్, సీనియర్ ట్రీట్మెంట్ సూపెర్వైజర్ విజయ గౌరీ , పి బి హెల్త్ విజిటర్ ప్రసాద్ బాబు , డాట్ ప్లస్ సూపెర్వైజర్ ధనలక్ష్మి , ఎం పి హెచ్ ఎస్ మురళిలతో మంత్రి పేర్ని నాని ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్షయ అనేది ఒక అంటువ్యాధి అని, టీ బి వ్యాధి పట్ల ప్రజలకు క్షుణంగా మీరంతా తెలియచేయాలని సూచించారు. ముఖ్యంగా మనలో రోగ నిరోధక శక్తీ తగ్గినప్పుడు ఈ బ్యాక్టీరియా చురుగ్గా మరింత వేగంగా మారుతుందనన్నారు. గతంలో టీబీ వస్తే రెండు మూడు నెలలు ఆసుపత్రులలో ఉండి చికిత్సలు తీసుకునేవారని , అయితే ఇప్పుడు ఆధునిక చికిత్సలు మనకు అందుబాటులో వచ్చాయిన్నారు.. టీబీ నుంచి కోలుకునేవాళ్ల సంఖ్య పెరిగిందని తెలిపారు క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని అమలులో ఉన్న పర్యవేక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తూ చర్యలు తీసుకుంటే సానుకూల ఫలితాలు సాధించవచ్చన్నారు.

## జిల్లాకేంద్రం కోరుతూ మాజీ ఎమ్మెల్యే బండారు ఆమరణ దీక్ష



నరసాపురం, మార్చి 24 (ప్రజాపాలన ప్రతినిధి) : నర్సాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నర్సాపురం మాజీ శాసనసభ్యుడు బండారు మాధవనాయుడు గురువారం ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ముందుగా ఆయన స్థానిక రాయపేటలోని తన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించే విషయంలో స్థానిక శాసనసభ్యుడు ముదునూరి ప్రసాదరాజు, మంత్రి పేర్ని నాని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. భౌగోళిక పరిస్థితుల ఆధారంగా భీమవరంను జిల్లా కేంద్రంగా ప్రకటించారని చెబుతున్న ఎమ్మెల్యే, మంత్రి పేర్ని నానికి శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్రాలకు భౌగోళిక పరిస్థితులు వర్తించవా అని ఆయన ప్రశ్నించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంతోనే జిల్లాల పునర్విభజన చేశారని కానీ జిల్లాలోనే అన్ని విధాలుగా వెనుకబడిన ప్రాంతమైన నరసాపురంను కాదని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందిన భీమవరంను జిల్లా కేంద్రంగా ఎలా ప్రకటిస్తారని మాధవనాయుడు ప్రశ్నించారు. గత 52 రోజులుగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, విద్య, వైద్య, వాణిజ్య సంఘాలు జిల్లా కేంద్రంపై జేఏసీ ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతుంటే ఎమ్మెల్యే ముదునూరి కలెక్టరుకు, ముఖ్యమంత్రికి, చీఫ్ సెక్రటరీకి వినతిపత్రాలు అందించి ఫోటోలకు ఫోజులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఇంత తీవ్రత ఉన్న సమస్యపై ఎమ్మెల్యే శాసనసభలో జీరో అవర్లో ప్రస్తావించడంపై ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. తమ ప్రాంతానికి జరిగిన అన్యాయంపై ప్రజలు తీవ్ర అసహనంతో ఉద్యమం చేస్తుంటే తనను రెండు సార్లు ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే అపహాస్యం చేస్తూ షికార్లు తిరుగుతున్నారని ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల కోసం, కన్నతల్లి లాంటి నరసాపురం నియోజకవర్గం కోసం పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో, మహాత్మాగాంధీ ఆశయంతో, అంబేద్కర్ రాజ్యాంగ సిద్ధాంతాలతో నియోజకవర్గానికి న్యాయం జరగాలని, ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకోసం, నియోజకవర్గ అభివృద్ధికోసం ఈరోజు నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నానని బండారు మాధవనాయుడు ప్రకటించారు. సమావేశానంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో ఆయన ఆమరణ నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా మాధవనాయుడుకు జేఏసీ నేతలు, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, ప్రజా సంఘాలు, విద్యా, వైద్య, వాణిజ్య సంఘాల ప్రముఖులు శిబిరం వద్దకు చేరుకుని తమ సంఘీభావం ప్రకటించారు.

## రాష్ట్రంలో మైనార్టీలకు రక్షణ లేదు: టిడిపి నాయకులు



నరసరావుపేట.మార్చి.24. ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని టిడిపి తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు అన్నారు.నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు షేక్ సైదావలి, మైనార్టీ టిడిపి సీనియర్ నాయకులు మన్నన్ షరీఫ్, పఠాన్ సలీమ్ ఖాన్, నరసరావుపేట నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ మాబు, సెక్రెటరీ షేక్ కొమ్మాలపాడు మస్తాన్, పట్టన మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్, షేక్ సుభాని, ప్రధాన కార్యదర్శి షేక్ ఖలీల్, సయ్యద్ భాష, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మైనార్టీలకు రక్షణ లేదని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరులో ముస్లిం మైనార్టీ కుటుంబానికి చెందిన బాలిక మిస్బా మరణం వెనుక వైసిపి నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. చక్కగా చదువుకొనే పేదింటి ముస్లిం బాలికను స్కూల్ ప్రిన్సిపాల్ తో సహా వైసిపి నాయకులు వేధించారని, ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మరణించినా ఆ బాలిక కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి మూడేళ్ళ ప్రభుత్వంలో రాష్ట్రం లో అనేక చోట్ల ముస్లిం మైనార్టీల పై దాడులు, హత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ ముస్లిం మైనార్టీ ఓట్ల తో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గత టిడిపి ప్రభుత్వం లో ఇచ్చిన రంజాన్ తోఫా, విదేశీ విద్య తో పాటు అనేక పథకాలకు తూట్లు పొడిచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలందరు ఏకమై జగన్ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన బాబు మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజా వేదిక, అన్నా క్యాంటిన్ లు కూల్చి వేతలు చూస్తుంటే జగన్ ప్రభుత్వం లో నిర్మాణాలకంటే కూల్చి వేతలే కనబడుతున్నాయన్నారు. వైసిపి ప్రభుత్వం లో టిడిపి నాయ్యకులు, కార్యకర్తల పై అక్రమ కేసులు పెడుతున్నారన్నారని, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీల పై దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం లో నష్ట పోయిన మిర్చి రైతులకు న్యాయం చేయాలని, వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల దగ్గర కొన్న ధాన్యానికి తక్షణమే ప్రభుత్వం డబ్బులు చెల్లించాలని, పంటలు పండక, గిట్టుబాటు ధర లేక, ఈ సమయంలో శిస్తు నీటి తీరువా వడ్డీ తో సహా బలవంతంగా వసూళ్లు చేయాలని ప్రభుత్వం పూనుకోవటం దారుణమన్నారు.

## సీఐ కనకారావు నేతృత్వంలో 180 తెలంగాణమద్యం బాటిల్ స్వాధీనం



నందిగామ మార్చ్ 24ప్రజా ప్రతినిధి: అక్రమార్కులు ఇప్పటికీ అనేక దారుల్లో అనేక రూపాల్లో తెలంగాణ నుంచి మద్యం సరఫరా చేసస్తూనే ఉన్నారు పోలీసులు దాడులు పట్టుబడుతున్న అప్పటికీ అక్రమార్కులుఈ వ్యాపారాన్ని ఆపడం లేదు అయినప్పటికీ పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహిస్తూ ఏ ఒక్కరిని వది లిపెట్టకుండా స్థానిక సిఐ కనకారావు నేతృత్వంలోగురువారం జుజ్జూరు సురేష్ వ్యక్తి ఇంట్లో 185 తె లం గాణ మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసున మోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ కనకారావు మా ట్లాడుతూ అక్రమ మద్యం పేకాట,జూదం తది త ర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాల్లో పాల్గొనేవ్యక్తులను ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు యువత సన్మార్గంలో నడవాలని ఆయన అన్నారు

### ఓ టి ఎస్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



పి గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి..: పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటిఎస్ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పి గన్నవరం ఎంపిడిఓ కుమార్ కోరారు. మండల పరిషత్లో అధికారికంగా అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఓ టి ఎస్ పథకం ద్వారా రుణ విముక్తి లభించడమే కాకుండా, సొంత ఆస్తి పత్రాలు లభిస్తాయని ఎంపీడీవో ఐ.ఇ. కుమార్ వివరించారు. వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికార వైఎస్ఆర్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు




జగ్గయ్యపేట మార్చి 24 ప్రజా పాలన ప్రతినిధి:జగ్గ య్యపేట నియోజకవర్గం నందిగామ మండలం దా ములూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పా ర్టీకి చెందిన 4 కుటుంబాలు సూరగాని భాస్కర్, గుడి దె నాగబాబు, గుంజ వీరయ్య,బత్తుల గోపీలు గురు వారం పట్టణంలో విజయవాడ పార్లమెంటు తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురాం, టిడిపి జాతీయ కోశాధికారి %ద% మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగో పాల్ తాతయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చే రారు. వీరికి పార్టీ కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వా నించారు.

## గుడ్లవల్లేరు లో ఎన్టీఆర్ విగ్రహంను లారీతో గుద్ది డేమేజ్ చేసిన కేసులో నిందితుడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 24:ప్రమాదవశాత్తు లారీ గుద్దడం వలన విగ్రహం విరిగి నది కానీ రాజకీయ కోణం ఏమీ లేదు- పామర్రు సీఐఈ కేసును సామరస్యంగా, అతి తక్కువ సమయంలోనే చేధించినందుకు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తెల్లవారుజామున గుడ్లవల్లేరు గ్రామం లో ఉన్న ఎన్టీఆర్ గారి విగ్రహం డేమేజ్ అయిందని సమాచారం అందిన వెంటనే సిసి కెమెరాలు పరిశీలించి విగ్రహ డేమేజ్ కు కారణమైన ముద్దాయిని అదుపులోనికి తీసుకున్నట్లు ఈరోజు పామర్రు సీఐ వెంకటనారాయణ గారు విలేకరుల సమావేశంలో కేసు పూర్వాపరాలు వెల్లడించారు.వివరాల్లోకి వెళితే ఈ రోజు ఉదయం తెల్లవారుజామున 6 గంటల సమయంలో గుడ్లవల్లేరు గ్రామ పరిధిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం గుర్తు తెలియని వాహనం గుద్ది డేమేజ్ చేసినట్టుగుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ కు సమాచారం రాగా, సమాచారం అందిన వెంటనే గుడ్లవల్లేరు ఎస్ఐ ఏసోబు మరియు, సిబ్బంది కలిసి ఆ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించి, సమీపంగా ఉన్న సీసీ టీవీ ఫుటేజ్ పరిశీలించి %ూ్రా37ఇ% 4559 అనే నెంబర్ గల లారీ ప్రమాదవశాత్తు, అనుకోకుండా విగ్రహాన్ని ఢీకొనడంతో విగ్రహం డేమేజ్ అయిందని గుర్తించి, లారీ యొక్క వివరాలను సేకరించి, లారీ డ్రైవర్ అయిన అబ్దుల్ హాఫీజ్ ను అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ సంఘటన ప్రమాదవశాత్తు అనుకోకుండా జరిగింది. ఈ సంఘటన వెనుక ఎటువంటి రాజకీయ కోణం లేదని తెలిపారు.

### అంగనవాడి సెంటర్ నందు పోషన్ అభియాన్ లో భాగంగా పౌష్టికాహారం పక్షోత్సవాలు



వినుకొండ మార్చి 24(ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ మండలం వితంరాజుపల్లి గ్రామం నందు గల అంగనవాడి సెంటర్ నందు పోషన్ అభియాన్ లో భాగంగా పౌష్టికాహారం పక్షోత్సవాలు 21వ తారీకు నుండి 4 వ తారీఖు వరకు పదిహేను రోజులపాటు నిర్వహించే పక్షోత్సవాలు నాలుగో రోజు అయినా ఈ రోజు (ఐ సి డి ఎస్) సి డి పి ఓ అనురాధ, ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రం నందు సాంప్రదాయ వంటల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పెనుమాల సుమలత పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం శ్రీకారం చుట్టి నిర్వహిస్తున్న అత్తా - కోడలు, తల్లి - కూతురు, వదిన - మరదలు వీరిచే నిర్వహిస్తున్న వంటలు పోటీలు మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అలానే ఈ కార్యక్రమాల ద్వారా మహిళా ఉన్నటువంటి అనైక్యత తొలగి మంచి భావాలతో నడుచుకుంటారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ మహిళా పోలీస్ గౌసియా బేగం, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ మాణిక్యం, అంగన్వాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి, ప్రభావతి, రాజ్యలక్ష్మి, ఆయాలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలని తాహసీల్దార్‌కు వినతి పత్రం



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి మార్చి24: మొవ్వ మండల తాసిల్దార్ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి రైతు సమస్యలు గురంచి తాసిల్దార్ తో చర్చించి త్వరగా సమస్యలను పరిష్కారించాలని వినతి పత్రం అందచేసిన పామర్రు నియోజకవర్గం ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా, మొవ్వ మండల అధ్యక్షులు మండవ కృష్ణ, వారితో పాటు సీనియర్ నాయకులు మండల, గ్రామా నాయకులు పాల్గొన్నారు.

## గడ్డం శ్రీను మృతదేహానికి మరోసారి పోస్టుమార్టం చెయ్యండని హైకోర్ట్ తీర్పుకు హర్షం: గోగులమూడి రాజు

పెనమలూరు ప్రజాపాలన ప్రతినిధి : పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ తాళ్లపూడి మండలం మల్లకంపల్లి గ్రామ ఆధిపత్య అగ్రకుల కులదురహంకారుల చేతిలో హత్యకు గురైన దళిత పాలేరు యువకుడు గెడ్డం శ్రీను మృతదేహానికి మరోసారి పోస్టుమార్టం చెయ్యాలని హైకోర్ట్ జడ్జి జస్టిస్ డివిఎస్ వర్మ తీర్పుకు పీవీ రావు మాల మహానాడు కృష్ణా జిల్లా అధ్యక్షుడు గోగులమూడి రాజు ఈ రోజు కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. ఎయిమ్స్, గుంటూరు మెడికల్ ఆసుపత్రి పాటు ముగ్గురు డాక్టర్ల బృందంతో పోస్టుమార్టం చెయ్యాలని , రిపోర్టును త్వరితగతిన పంపాలని , విచారణ అధికారిగా ఉన్న డిఎస్పీ చేసిన నివేదిక 15 రోజుల్లో హైకోర్ట్ కి పంపాలని ఉత్తర్వులు ఇవ్వడం సంతోషకరమైన తీర్పు అన్నారు. గెడ్డం శ్రీను ఆ గ్రామ ఆధిపత్య అగ్రకుల కులదురహంకారులు హత్య చేశారని తల్లిదండ్రులు , దళిత ప్రజాసంఘాలు దశలవారీగా ఆందోళన చెయ్యడం జరిగింది . కానీ ఆ గ్రామంలో ఉన్న రిటైర్డ్ పోలీసు అధికారి సహాయంతో హత్య కాదని పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని అనుమానాస్పద కేసుగా నమోదు చేశారు . ముద్దాయిలకు రాజకీయ నాయకులు అండగా ఉన్నందున పోలీసులు నిర్లక్ష్యం ప్రదర్శించి బాధితులకు అన్యాయం చేశారు . బాధిత కుటుంబాలు దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యాన 150 రోజులు పైగా సచివాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు చేశారు . చివరిలో ఎస్సి కమీషన్ ముద్దాయిలపై హత్య కేసుతో పాటు అట్రాసిటీ కేసు కట్టి ఎఫ్ ఐ ఆర్ ఇవ్వాలని దీక్షలో కూర్చున్నారు.దీనిపై తల్లిదండ్రులు హైకోర్ట్ లో వెయ్యడం జరిగిందన్నారు. ఇకనైనా పోలీసులు ప్రభుత్వం దళిత, గిరిజనులపై జరుగుతున్న దుర్మార్గమైన కులదురహంకార దారుణమైన దాడులు , అత్యాచారాలు , హత్యలు లాంటి చర్యలపై స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చెయ్యాలని కోరారు.

## సప్తగిరి గ్రామీణ బ్యాంక్ శాఖను ప్రారంభించిన చైర్మన్ ప్రసాద్



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 24: నందివాడ మండలం తుమ్మల పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన సప్తగిరి గ్రామీణ బ్యాంక్ శాఖను ఆ బ్యాంకు చైర్మన్ ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 227వ శాఖను తుమ్మల పల్లి గ్రామంలో ప్రారంభించడం సంతోషకరమని చైర్మన్ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

## రాజీ మార్గమే రాజ మార్గం..



వినుకొండ మార్చి 24(ప్రజాపాలన ప్రతినిధి ): వినుకొండ మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఏ.తౌషద్ హుస్సేన్ గారి అధ్యక్షతన వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు త్వరలో జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ 14-05-2022 న రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించు కొనవలసిందిగా న్యాయ మూర్తి తెలియజేసినారు. అలాగే తమ విలువైన సమయాన్ని వృదా చేసుకోకుండా రాజీ తోనే ఎక్కువ కేసులు పరిష్కరించ వలసిందిగా కొరినారు,రాజీ మార్గమే రాజ మార్గం అని అన్నారు. న్యాయ వాదులు అందరూ ఎక్కువ రాజీ పడదగినా కేసులను జాతీయ మెగా లోక్ అదాలత్ లో నమోదు చేసుకోవలసిందిగా కొరినారు, ఈ కార్యక్రమములో భాను తేజ, పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, రావెల్మోహనరావు,నాగేశ్వరరావు, ఆన్మతుల్ల ఖాన్,చంద్ర, మూర్తి,సీతారామాంజనేయులు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు,గుమస్తాలు, పోలీసులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్.ఎల్.వై.ఎఫ్ అధ్యక్షునిగా రమేష్ బాబు



నరసాపురం, మార్చి 24 (ప్రజాపాలన ప్రతినిధి) : నారా లోకేష్ యువజన ఫౌండేషన్ నరసాపురం నియోజకవర్గ అధ్యక్షునిగా తాడివాడ రమేష్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం నారా లోకేష్ యువజన పౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు నియామక పత్రాన్ని అందజేసినట్లు రమేష్ బాబు తెలిపారు. టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడుగా తాడివాడ రమేష్ బాబు ఇప్పటికే పార్టీకి తన సేవలను అందిస్తున్నారు. ఈ పదవిని బాధ్యతగా స్వీకరించి పార్టీ విధివిధానాలను ప్రజలలోకి తీసుకు వెళ్లి పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పార్టీ నేతలు కొప్పాడ రవీంద్రనాథ్, పాలూరి బాబ్జి, రాయుడు శ్రీరాములు, వాతాడి ఉమా, భూపతి నరేష్, పెంద్ర శ్రీను, భూపతి బాబ్జి, ఎండి మౌలాలి, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, మల్లాడి మూర్తి, కడిమి ప్రవీణ్, కొలచన శ్రీ పద్మ తదితరులు రమేష్ బాబుకు అభినందనలు తెలిపారు.

# రాజమహేంద్రవరంలో జాతీయ సంస్కృతీ మహోత్సవం



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి:ఆర్థిక, సాంఘిక, చారిత్రక, సాంస్కృతిక వైభవానికి చిరునామా అయిన రాజమహేంద్రవరం.. మరో సాంస్కృతిక మహోత్సవానికి ఆతిథ్యమిచ్చేందుకు ముస్తాబవుతోంది. ఈ నెల 26, 27 తేదీల్లో రెండు రోజుల పాటు జాతీయ సంస్కృతీ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ 12వ జాతీయ సంస్కృతీ మహోత్సవాలను మార్చి 26 మధ్యాహ్నం 3 గంటలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ లాంఛనంగా ప్రారంభించనుండగా.. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖా మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో వేడుకలు ఆద్యంతం అలరించనున్నాయి. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, సినీ రంగ ప్రముఖుల రాకతో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానం కొత్త శోభను సంతరించుకోనుంది.

**రెండు రోజులు పండగే:**

జాతీయ సంస్కృతీ మహోత్సవంలో భాగంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీ మైదానంలో రెండు రోజుల పాటు భారతదేశ మహోన్నత సంస్కృతీ, సంప్రదాయ వారసత్వాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు జరుగుతాయి. భిన్నత్వంలో ఏకత్వానికి మచ్చుతునకగా నిలిచే ఈ వేడుకల్లో తేట తెలుగు సంస్కృతి, కళల కనువిందు, వంటకాల విందులతో పాటు ఇతర రాష్ట్రాల సంస్కృతీ వైభవం, విశిష్టతను చాటిచెప్పే కార్యక్రమాలూ భాగమవుతాయి. ఏక్ భారత్-శ్రేష్ట భారత్ లక్ష్యాలు, కలలను సాకారం చేసే క్రమంలో జానపద, గిరిజన కళలు, నృత్యం, సంగీతం, సాంస్కృతిక ప్రదర్శనలతో కళాకారులు అలరించనున్నారు. దేశ సుసంపన్న సాంస్కృతిక వారసత్వ ప్రదర్శనకు అత్యుత్తమ వేదికగా ఈ జాతీయ సంస్కృతీ మహోత్సవాలు నిలుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. సాంస్కృతిక విశిష్టతను నేటి తరానికి అందించడంతో పాటు భవిష్యత్ తరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు అహర్నిశలు కృషిచేస్తున్న కళాకారులకూ ఇలాంటి వేడుకలు జీవనోపాధిని చూపిస్తాయి.

**2015 నుంచి మొదలు:**

భారతదేశ విశిష్ట సంస్కృతి, వారసత్వ సంపద పరిరక్షణ, ప్రోత్సాహం, విస్తృత వ్యాప్తి లక్ష్యంగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ జాతీయ సంస్కృతీ మహోత్సవాలను నిర్వహిస్తోంది. ప్రజలకు ముఖ్యంగా యువతకు దేశ సాంస్కృతిక ఔన్నత్యాన్ని తెలియజేసేందుకు ఈ వేడుకలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దేశంలోని ఏడు జోనల్ సాంస్కృతిక కేంద్రాల క్రియాశీల భాగస్వామ్యంతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఈ వేడుకలను ఏటా నిర్వహిస్తోంది. 2015లో తొలి జాతీయ సంస్కృతీ మహోత్సవ వేడుకలు న్యూఢిల్లీలో జరగ్గా.. 11వ ఉత్సవాలకు గతేడాది ఫిబ్రవరి 14 నుంచి 28 వరకు పశ్చిమబెంగాల్ ఆతిథ్యమిచ్చింది. ఈ ఏడాది 12వ జాతీయ సంస్కృతీ మహోత్సవాలు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 26 నుంచి ఏప్రిల్ 3 వరకు జరగనున్నాయి. మార్చి 26, 27 తేదీల్లో రాజమహేంద్రవరంలో 29, 30 తేదీల్లో వరంగల్‌లో ఏప్రిల్ 1 నుంచి 3 వరకు హైదరాబాద్‌లో వేడుకలు జరుగుతాయి. తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారిగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో దాదాపు వెయ్యి మంది కళాకారులు, పాకశాస్త్ర నిపుణులు తమ నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు.

**కళాకారులకు కొండంత అండగా:**

కోవిడ్ మహమ్మారి ఆర్థిక, సామాజిక రంగాలతో పాటు సాంస్కృతిక రంగాన్నీ ఇబ్బందులకు గురిచేసింది. కోవిడ్ కష్టాలు కళాకారులపై తీవ్ర ప్రభావం చూపి.. జీవనోపాధిని దెబ్బతీశాయి. ఇప్పుడిప్పుడే కోవిడ్ నుంచి నెమ్మదిగా కోలుకుంటున్న తరుణంలో జాతీయ సంస్కృతీ మహోత్సవ కార్యక్రమాలు కళాకారుల్లో కొత్త ఉత్సాహం నింపనున్నాయి. కళాకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొండంత అండగా నిలుస్తున్నాయనే గొప్ప భరోసా ఈ కార్యక్రమాల ద్వారా లభించనుంది. ఇకపైనా విజయవంతంగా తమ ప్రదర్శనలు ఇచ్చేందుకు, కళావైభవాన్ని చాటిచెప్పేందుకు కళాకారులకు ప్రభుత్వాల ప్రోత్సాహం ఉంటుంది. కళాకారులకు సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఆత్మీయ బంధం పెనవేసుకుంటుంది. భిన్న సంస్కృతుల ప్రజల మధ్య పరస్పర అవగాహన, సోదరభావం ఏర్పడి.. తద్వారా భారతదేశ బలమైన ఐక్యత, సమగ్రతను సురక్షితం చేస్తుంది.

**తొలిసారి తెలుగు రాష్ట్రాల్లో: జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్:**

కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ తొలిసారిగా తెలుగురాష్ట్రాల్లో జాతీయ సంస్కృతీ మహోత్సవాలను నిర్వహిస్తోంది. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో మార్చి 26, 27 తేదీల్లో ఉత్సవాలు జరగనున్నాయి. 26వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్.. వేడుకలను ప్రారంభిస్తారు. అనంతరం స్థానిక కళా, జానపద, నృత్య ప్రదర్శనలు ఉంటాయి. ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. కళా ప్రదర్శనలు తిలకించేందుకు వచ్చేవారికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. కార్యక్రమానికి పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తోంది. 15 ఫుడ్ కోర్టుల్లో ఆయా ప్రాంతాల, స్థానిక ప్రత్యేక వంటకాల ప్రత్యక్ష తయారీ జరగనుంది. అదే విధంగా ఏడు జోన్ల కళాకారులకు 70, స్థానిక కళాకారులకు 30 సాంస్కృతిక ప్రదర్శనల స్టాళ్లను కేటాయించడం జరిగింది. జాతీయ సంస్కృతీ మహోత్సవాల నేపథ్యంలో గురువారం కాకినాడలో కళాకారులతో శోభాయాత్ర నిర్వహించగా, శుక్రవారం రాజమహేంద్రవరంలో ఈ యాత్ర నిర్వహణకు ఏర్పాట్లు చేశాం.

## ఇళ్ల పట్టాల పంపిణీ ఇంకెప్పుడు ?



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి మార్చి 24 :వైసిపి ప్రభుత్వం హంగామా తప్ప పేద ప్రజలకు నిలువ నీడ ఏర్పాటు చేయలేకపోయిందని తెలుగు యువత కాకినాడ జిల్లా ప్రధాన కార్యనిర్వహణ కార్య దర్శి ఉంగరాల గణేష్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. గోకవరం మండలం రంప యెర్రంపాలెం గ్రామంలో సుమారు 400 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయవలసి ఉండగా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు గా వ్యవహరిస్తుందని తెలిపారు. కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారం చేపట్టిందని, ఈ మూడు సంవత్సరాల పాలనంతా అక్రమ కేసుల పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం తప్ప, ఉన్న భవనాలను కూల్చివేయడమే పనిగా పెట్టుకుందే గాని, కొత్తగా ఒక ఇల్లు కూడా నిర్మించలేకపోయిందని, పాలనంతా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు అయిపోయింది కానీ పేదవాడి ఇంటి కల నెరవేర్చలేక పోయిందని ఉంగరాల గణేష్ ప్రభుత్వంపై ధ్వజ మెత్తారు.రాష్ట్రంలో ప్రతి గ్రామంలోకొన్ని వందల కోట్లు పెట్టి భూములు కొన్నారని, రంప యెర్రంపాలెం గ్రామంలో ఒక సెంటు భూమి కూడా కొనలేదని, గ్రామంలో ఉన్నటువంటి 10 లక్షల రూపాయల విలువ గల బందీలదొడ్డిని పడగొట్టినారని, ఒకపక్క స్మశానం మరోపక్క చెరువు ఉన్నదని, చెరువు పూర్తిగా నిండితే ఇళ్లస్థలాలు మునిగి పోయే ప్రమాదం ఉందని మరొక చోట రాళ్లు రప్పల్లో ఉన్నమెట్టపై నివాస యోగ్యం కాని చోట ఇల్లు నిర్మిస్తామని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తోందిని, ఈ మూడు సంవత్సరాల పాలనలో పేదవాడి ఇంటికి ఒక పునాది రాయి కూడా పడలేదని ఉంగరాల. గణేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారు ప్రతి ఇంటికి సిమెంట్ రోడ్లు వేయించారని, నెహ్రూ గారు చేసిన అభివృద్ధి తప్ప గ్రామంలో ఏ మూలన కూడా ఒక అభివృద్ధి కార్యక్రమం జరగలేదని గణేష్ అన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ గారు ఏర్పాటు చేసినటువంటి సత్యసాయి మంచినీటి కోసం 6 మినీ ట్యాంకులు కట్టించారని, రైతు భరోసా పేరు చెప్పి ఒక మంచి నీటి ట్యాంకును కూల్చివేశారని, ఇప్పటికీ ట్యాంక్ ను పునరుద్ధరించలేదని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో 10 కుటుంబాలకు ఇల్లు మంజూరు అయినవని, తమ ఉంటున్న తాటాకు ఇళ్లు పడగొట్టుకుని పక్కా గృహాలు నిర్మించుకుందాం అనికొని 10 కుటుంబాలు చిన్న టెంట్ లో ఉంటున్నారని ఎప్పటికైనా వాళ్లకి ఇళ్లు మంజూరు చేయాలని గణేష్ అన్నారు... ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పంతం.వీరబాబు, కోరుకొండ. సత్తిబాబు,నవనాసి.గణపతి, దాసరి. సుబ్బారావు, సమ్మె ట్ల. అన్నారం, గంగ బాబు,హల్లెలూయ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శునకాలే అన్నదాతకి శ్రీరామరక్ష



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి24 : సాధారణంగా మనం బయట ప్రయాణాలకు , వ్యవసాయ పనుల నిమిత్తం పంట పొలాల్లో వెళ్లేటప్పుడు ఇంట్లో కుటుంబ సభ్యులు లేదా స్నేహితులు తోడుగా వస్తుంటారు. బాపులపాడు మండలం వీరవల్లి ఓ రైతు తాను ఎడ్ల బండి తో ఎంత దూరం వెళ్లిన రెండు శునకాలు తోడు వెళ్లటంమే కాక అతనికి రక్షణ ఉంటున్నాయి ఎడ్ల బండి నడుపుకుంట వెళ్తున్న రైతు పేరు బరగడ ఏసుకుమార్. చిన్ననాటి నుంచి వ్యవసాయం , పశువుల పోషణ , ఎడ్ల బండి నిర్వహణే ప్రధాన వృత్తిగా జీవనం సాగిస్తున్నాడు. నాలుగు సంవత్సరాలు క్రితం చేరువు వద్ద రెండు కుక్క పిల్లలు ఒంటరిగా తిరుగుతుంటే ఇంటికి తీసుకువెళ్లి పాలు మంచి అహారం పెట్టి పెంచాడు. ఇంట్లో కుటుంబ సభ్యులుగా మారిపోయాయి. రైతు రైతు ఏసు కుమార్ తండ్రి కృష్ణారావు , సోదరుడు సతీష్ కలిసి అవులు గేదెలు కలిపి 40 పశు పోషణ , 18 ఎకరాల కౌలు కి వ్యవసాయం సాగు చేస్తున్నారు. పశువుల మేత తీసుకువచ్చేందుకు, వ్యవసాయ పనులు కోసం ప్రతి రోజు ఎడ్ల బండి కట్టుకుని ఏసుకుమార్ వెళ్లేవారు. కుక్కపిల్లు రెండేళ్ల వయస్సు నుంచి ఎడ్ల బండి తో వెళ్లటం అలవాటు పడ్డాయి. రైతు ఎక్కడికి వెళ్లిన అయనతో వెళ్లటం ప్రారంభించాయి. ఇంట్లో వదిలివెళ్లిన రైతు కోసం పంట పొలంకి వెళ్లేవి. రైతు రాత్రి వేళల్లో పంట పొలం వద్ద రైతు పడుకున్న ఎద్దులకు , పంట పొలాన్ని రాత్రి అంతా శునకాలే నిద్రపోకుండా కాపాల కాస్తుంటాయి.... ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అలికిడి వినిపించిన వెంటపడి పట్టుకునే.వరకు ఉరుకోవు. ఏసుకుమార్ పెట్టిన అహారం తప్ప బయట ఎవరు పెట్టిన తినవు శునకాలను తన సొంత బిడ్డలు వలే సాకటం వల్లనే రైతు పై ప్రేమ చూపిస్తున్నాయి. మూగజీవాలు చూపించే నోటి మాటలతో వర్ణించలేమన్నారు. మనం వాటికి వేసే పిడికెడు అన్నం బోలెడంత ప్రేమను చూపిస్తాయని రైతు ఏసుకుమార్ చెబుతున్నాడు.

## 21వ రోజుకు చేరుకున్న వెటర్నరీ విద్యార్థుల నిరవధిక దీక్ష




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి24: గన్నవరం ఎన్టీఆర్ పశు వైద్య కళాశాల విద్యార్థుల నిరవధిక దీక్ష 21 వ రోజుకీ చేరుకుంది. ఈరోజు కళాశాల అవరణలో రెడ్.క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 30 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా తమకి జరుగుతున్న అన్యాయం పై నిరసన తెలుపుతూ మరో వైపు ప్రజాసేవ పై దృష్టి పెట్టారు. యూనివర్సిటీ అధికారులు రోజుకో మాటలతో విద్యార్థులను మభ్యపెడుతున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చొరవ చూపి విద్యార్థులు సమస్య పరిష్కారం చూపాలని కోరారు.

## పెట్రోల్ ధరల పెంపునకు వ్యతిరేకంగా సిపిఎం విన్నూత్న నిరసన



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి మార్చి24: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా గురువారం సిపిఎం ఆద్వర్యంలో గన్నవరం లో విన్నూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు పుల్లలు మోపులు తలపై పెట్టుకుని నడుస్తూ అందరినీ ఆలోచింపజేశారు. విపరీతంగా పెరిగిన పెట్రోలు ధరలతో గ్యాస్ వాడలేని రోజులు వచ్చాయని ,పుల్లలు వాడుకునే పరిస్థితి ఏర్పడిందంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం చాలా దుర్మార్గం గా ఉందని సిపిఎం జిల్లా నాయకులు కె.వెంకటేశ్వరరావు దుయ్యబట్టారు. కేంద్రం విధానాలను రాష్ట్రంలోని జగన్ వ్యతిరేకించడం లేదన్నారు. ప్రజల జీవితాలతో ఆటలాడుతున్న పాలకులు తగిన మూల్యం చెల్లిస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు ఆంజనేయులు, మహేష్, జయమ్మ , ఏసుదాసు, రాంబాబు, మానికొండ రవి , తాతబ్బాయి, దాసి బాబూరావు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని ఆదుకోవాలి



వినుకొండ మార్చి 24(ప్రజాపాలన ప్రతినిధి):జర్నలిస్ట్ ఉప్పుమస్తాన్ రావు ప్రధమ వర్ధంతి సందర్భంగా వినుకొండ జర్నలిస్టులు గురువారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద సంతాపం జర్నలిస్టు మస్తాన్రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మస్తాన్రావు కరోనాతో మృతిచెందడం బాధాకరమని, ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వినుకొండ జర్నలిస్ట్ సంఘం కార్యదర్శి యార్లగడ్డ రామ్మోహన్రావు అన్నారు. సుమారు పదేళ్లపాటు వినుకొండ విలేకరిగా అందించిన సేవలు మరువలేనివన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై సాంబశివరావు, సీనియర్ జర్నలిస్టు లగడపాటి వెంకట్రావు, యార్లగడ్డ అజాద్, కామిశెట్టి దుర్గాప్రసాద్, ఘంటా రాజ కోటేశ్వరావు, తెప్పల శ్రీనివాసరావు, దుర్గ, పారెల మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




వినుకొండ మార్చి 24(ప్రజాపాలన ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు కష్టజీవులు ఉద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి వినుకొండ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు భూదాల శ్రీనివాసరావు, కొండ్రముట్ల చిన్న సుభాని లు కార్మికవర్గానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక సివిల్ సప్లై గోడౌన్ లో పని చేస్తున్న కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అసంఘటిత రంగాల్లో కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందని, ముఠా కూలీలు హమాలీలు ఆటో వర్కర్లు వీధి విక్రయదారులు వీరందరికీ ప్రభుత్వపరంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు తమ కష్టంతో సృష్టించుకున్న ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిలుపు చేయాలని కార్మికుల హక్కులను 4 కోడ్ లుగా కుధించడాన్ని ఆపివేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేస్తూ 28, 29 తేదీలలో జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికవర్గానికి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏఐటీయూసీ నాయకులు మారుతి వరప్రసాద్, మారం వెంకటేశ్వర్ రెడ్డి, పెనుమాల మల్లయ్య, మల్లికార్జున, పగడాల వెంకట నారాయణ రెడ్డి కళ్ళం వెంకటేశ్వర రెడ్డి, కొమ్ము తోటి సాంబయ్య, పోతిరెడ్డి నవీన్ రెడ్డి, పమ్మి శయన రెడ్డి, పొనుగోటి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగిపై పూజారి దాడి



వినుకొండ మార్చి 24(ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ మండలం లోని ఏనుగు పాలెం గ్రామము నందు ఒక గుడికి అనధికారికంగా విద్యుత్ వాడుతున్న వైర్లను సిబ్బంది తొలగించి నందుకు ఏనుగు పాలెం జూనియర్ లైన్ మెన్ గా పనచేస్తున్నా శ్రీనివాసరావు ను తన విధులు నిర్వర్తించుచుండగా పూజారి అయినటువంటి అప్పిసెట్టీ ఆంజనేయులు మరియు ఆయన భామర్ధి ఇద్దరు కలిసి వచ్చి గుడికి కరెంట్ వైర్లు కట్ చేస్తావా నా కొడకా అని నాన భూతులు తిట్టి,ప్రక్కనే ఉన్న కర్ర ను తీసుకొని కర్రతో కొట్టి బలవంతంగా జేబు లోని బండి తాళం తో సిబ్బంది బైక్ తీసుకొని నీకు దిక్కున్న చోట చెప్పుకో అని అక్కడ నుండి వెళ్ళిపోయారు. మనస్తాపంతో గురి అయిన విద్యుత్ శాఖ ఉద్యోగి తన సిబ్బంది తో కలిసి వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్ నందు యస్ ఐ చెన్నకేశవవులు కి తగు చర్యలు నిమిత్తం పిర్యాదు చేయడం జరిగింది.

## వినుకొండ లో బార్ అసోసియేషన్ ఎన్నికలు

వినుకొండ మార్చి 24(ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జరిగినది.అందులో భాగముగా ప్రెసిడెంట్ పదవికి,5గురు,వైస్ ప్రెసిడెంట్ పదవికి 4గురు, సెక్రెటరీ పదవికి 3గురు,జాయింట్ సెక్రటరీ పదవికి 2, కోశాధికారి పదవికి 1, అభ్యర్దులు పోటీలో ఉన్నారు. అనంతరం అభ్యర్థుల నామినేషన్ పరిశీలన మరుసటి దినము 26-03-2022 న అభ్యర్దులు పోటీ విరమించు కొనే వారు చీసిన దరిమిలా,30-03-2022 న ఎన్నికలు అదే రోజు ఫలితాలు వెలువరించడం జరిగింది. ఈ విషయమును పత్రికా ముఖముగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ఎన్నికల అధికారి అయినటువంటి కే భాను తేజ తెలిపారు.

## పట్టణ పురవీధుల నందు టీబి అవగాహన ర్యాలీ




వినుకొండ మార్చి 24(ప్రజాపాలన ప్రతినిధి):ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవము సందర్భంగా. వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలోని టీబీ యూనిట్ వారి ఆధ్వర్యంలో. పట్టణంలోని 1 వ వార్డ్ బాలికల ఉన్నత పాఠశాల బాలికలతో పట్టణ పురవీధుల నందు టీబి అవగాహన ర్యాలీ మరియు క్షయ వ్యాధి నివారణ గురించి ర్యాలీ అనంతరం వైద్యశాల ఆవరణలో బాలికల చె మానవహారం ఏర్పాటు చేసి క్షయ వ్యాధి నివారణ గురించి వినుకొండ టీబీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్నెంట్ డాక్టర్. బుచ్చిబాబు, ఇతర డాక్టర్లు సిబ్బంది మరియు టీబీ యూనిట్ సూపర్వైజర్లు. ఎస్ కె. సుభాని, %చీ%. రాజేశ్వరరావు,లు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వినుకొండ టీబీ యూనిట్ పరిధిలోని. టీబీ కార్యక్రమాలలో అంకితభావంతో పనిచేసిన వినుకొండ సిహెచ్. డాక్టర్. గాయత్రి, డాక్టర్. రజాక్, శావల్యాపురం. (పి హెచ్ సి) పరిధిలోని కె. ఏసు లీల, (ఏఎన్ఎం) ఏనుగుపాలెం( పి హెచ్ సి )పరిధిలోని పి. శివరామకృష్ణ,(ఎల్ టి) వినుకొండ పట్టణ పరిధిలో బి. భాస్కర్ రెడ్డి, (ఎల్ టి కే) వెంకట్రావు, బి. గౌరీ,( ఏఎన్ఎం) జి ఎల్. తిరుపతమ్మ ,(ఏఎస్ హెచ్ ఏ) వీరిని ప్రశంసా పత్రాలు అందించి సత్కరించారు.

# రియల్టర్ హత్యకేసులో నిందితుల అరెస్టు




ఒంగోలు మార్చి 24 ప్రజాపాలన ప్రతినిధి. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రకాశంజిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన ఎర్రగొండపాలెంనకు చెందిన రియల్టర్ అచ్యుత ఆదినారాయణ హత్య కేసును పోలీసులు ఛేదించారు. అలాగే ఈ హత్యకు పాల్పడిన నిందితులను పోలీసులు అరెస్టు చేసి ఒంగోలులోని జిల్లా ఎస్పీ కార్యాలయం గెలాక్సీ భవన్లో మీడియా ముందు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాలికా గార్గ్ మాట్లాడుతూ జిల్లాలోని యర్రగొండపాలెం బస్టాండు సమీపంలో అచ్యుత ఆదినారాయణ రియల్ ఎస్టేట్ మరియు స్టీల్ వ్యాపారం చేస్తుంటాడు. మృతుడు ఆదినారాయణ సుబ్రహ్మణ్యం అను వ్యక్తికి రెండు ఎకరాల భూమి విషయంలో గత పద్నాలుగు సంవత్సరాల నుండి సివిల్ తగాదాలు కలవు. ఈ విషయమై మృతుడు ఆదినారాయణ ఒకటిన్నర సంవత్సరం క్రితం కుందూరి గురుప్రసాద్ దగ్గరకు వెళ్లి సెటిల్మెంటుకు సుబ్రహ్మణ్యంను పోలీసు స్టేషనుకి పిలిపించి న్యాయం చేయమని యర్రగొండపాలెం పోలీసులను కోరగా అప్పుడు యర్రగొండపాలెం పోలీసులు ఇది సివిల్ మేటరని ఆదినారాయణ, సుబ్రహ్మణ్యంలకు చెప్పి ఇక మీదట గొడవలు పడవద్దని చెప్పి ఏదయినా ఉంటే పెద్దల సమక్షంలో మాట్లాడుకోండని చెప్పారు. అంతట గురుప్రసాద్ తండ్రి రామయ్య మరియు స్థానిక పెద్దల సమక్షంలో సుబ్రహ్మణ్యం, ఆదినారాయణలను కూర్చోబెట్టి రెండు ఎకరాల భూమిలో ఆదినారాయణకు ఎకరా పాతిక సెంట్ల భూమి సుబ్రహ్మణ్యంకు డెబ్బై అయిదు సెంట్ల భూమి తీసుకోవడంతో పాటు కోర్టులో ఉన్న కేసును ఉపసంహరించుకునేలా పెద్ద సమక్షంలో అంగీకారం కుదిరింది. అయితే సుబ్రహ్మణ్యం దగ్గర నుండి గురు ప్రసాద్ మరియు అతని భాగస్తులు డెబ్బై అయిదు సెంట్ల భూమిని కొనుగోలు చేయడం జరిగింది. ఆ తరువాత ఆదినారాయణను కోర్టులో కేసు ఉపసంహరించుకోమనగా దానికి ఆదినారాయణ ఈ కోర్టుకేసు ఉపసంహరణ నాకు ఇష్టం లేదు రెండు ఎకరాల భూమి మరియు కోర్టు ఖర్చులు ఇస్తేనే కేసును ఉపసంహరించుకుంటానని అన్నాడు. దాంతో గురుప్రసాద్, అతని భాగస్తులు మస్తాన్ రెడ్డిలు లాయర్ దగ్గరకు సుబ్రహ్మణ్యంను తీసుకుని వెళ్లి ఆదినారాయణ లక్ష రూపాయలు ఇచ్చి చేసుకున్న అగ్రిమెంటుపై హైకోర్టులో పిటిషన్ వేశారు. దానిపై హైకోర్టు సుబ్రహ్మణ్యం మరియు అతని కుటుంబ సభ్యులకు అనుకూలంగా రెండు ఎకరాలు భూమిపై హక్కు ఉన్నట్లు తీర్పు వెలువరించడం జరిగింది. తరువాత గురుప్రసాద్, మస్తాన్ రెడ్డిలు సుబ్రహ్మణ్యంచే రెండు ఎకరాల భూమిని వారు భాగస్వామ్యం ద్వారా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దాంతో చనిపోయిన ఆదినారాయణ, గురుప్రసాద్, మస్తాన్ రెడ్డిలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, వివరాలు సేకరించి అందులో కొన్ని అసైన్డ్ భూములను మస్తాన్ రెడ్డి, గురు ప్రసాద్ లు ప్లాట్లుగా వేసి, అమ్మినట్లు వివరాలు సేకరించి హైకోర్టులో వేసినారు. దీంతో కోర్టు అసైన్డ్ భూములను కొనడానికి గానీ అమ్మడానికి గానీ ఎవరికి హక్కులేదని, వాటిని రెవిన్యూ అధికారులు స్వాధీనపరుచుకోమని ఉత్తర్వులు ఇవ్వగా సదరు కొన్నవారు, తమ డబ్బు వెనక్కు ఇవ్వమని మస్తాన్ రెడ్డి, గురు ప్రసాద్ లపై ఒత్తిడి చేయగా దానికి కారణమయిన ఆదినారాయణ అనే అతనిని చంపేస్తె ఎటువంటి సమస్య ఉండదని, మస్తాన్ రెడ్డి, గురు ప్రసాద్ లు ఆలోచించుకుని, గురు ప్రసాద్ వద్ద ట్రాన్స్పోర్ట్ కు బొలెరోలు నడుపుకునే జగన్నాధం మస్తాన్ ను పిలిపించి ఆదినారాయణ మమ్ములను మానసికంగా, ఆర్థికంగా చాలాఇబ్బదులు పెడుతున్నాడు అతనిని చంపాలి ఎంత ఖర్చు అయినా పర్వాలేదు, ఎవరినైనా మాట్లాడని అడగగా అప్పుడు జగన్నాధం మస్తాన్ తన దగ్గర బొలెరో వాహనంకు డ్రైవర్ గా పనిచేస్తున్న తన బంధువు అయిన జలగిరి రాజశేఖర్ తో ఈ విషయం చెప్పి, ఆదినారాయణను చంపడానికి నీకు ఇష్టం అయితే వాళ్ళు నీకు చాలా డబ్బులు ఇస్తారని చెప్పగా, అంతట జలగిరి రాజశేఖర్ తన మేనమామ కొడుకు కర్నూలు నివాసి అయిన పోలిశెట్టి అశోక్ కు ఫోన్ చేసి విషయం చెప్పగా గత నెల పదహారో తేదీన కర్నూలు నుండి పోలిశెట్టి అశోక్, వెంకటరెడ్డిలు యర్రగొండలపాలెం వచ్చి, మస్తాన్ రెడ్డి మరియు గురు ప్రసాద్ లను లాడ్జిలో కలువగా, మస్తాన్ రెడ్డితో వెంకటరెడ్డి మర్డర్ చేయడానికి 20 లక్షల రూపాయలు కిరాయి అడుగగా దానికి మస్తాన్ రెడ్డి, గురు ప్రసాద్ లు అంగీకరించి ముందు ఆదినారాయణ చనిపోవడమే మాకు కావాలి ఎంతయినా పర్వాలేదని ఆదినారాయణ ఎక్కడెక్కడ తిరుగుతాడు ఏ ఏ ప్రాంతాలలో తిరుగుతాడనే వివరాలు అశోక్, వెంకటరెడ్డిలకి తెలియచేసి ఆ ప్రాంతాలను చూపించమనగా సదరు పనికి లక్ష్మీనారాయణను పురమాయించగా వాటిని చూపించడం జరిగింది. మరల రాత్రికి వీరంతా కుంటలో కలువగా మస్తాన్ రెడ్డి వారిని ఏవిధంగా ఆదినారాయణను చంపుతారని అడుగగా వెంకటరెడ్డి కారు తెచ్చి ఆక్సిడెంట్ చేసి చంపితే ఎవ్వరికీ అనుమానం రాదు ఆక్సిడెంట్ కేసుగా అనుకుంటారని కారు కావాలంటే అడ్వాన్స్ కావాలని అడుగగా దానిపై మస్తాన్ రెడ్డి, గురు ప్రసాద్ లు లక్ష రూపాయలు వెంకట రెడ్డికి ఇవ్వగా అందులో ముప్పై వేలరూపాయలు అశోక్ కు మరియు ఇరవ వేల రూపాయలను రాజశేఖర్ కు ఇచ్చాడు.అయితే ఈనెల పంతోమ్మిది ఉదయం వెంకట రెడ్డి, అశోక్ లు కారును యర్రగొండ పాలెం తెచ్చి, రాజశేఖర్ మరియు మస్తాన్ తో ఆదినారాయణ కదలికలు తెలుసుకుంటూ రెడీ గత నెల ఇరవై తేదీ మధ్యాహ్నం ఆదినారాయణ మాచర్ల రోడ్డులో బ్రహ్మంగారి గుడి సమీపంలో ఒక గృహ ప్రవేశానికి వెళ్లడం గమనించిన రాజశేఖర్, అశోక్ ఫోన్ ద్వారా వెంకటరెడ్డికి చెప్పగా వెంకటరెడ్డి మాచర్ల రోడ్డు అటవీ శాఖ ఆఫీసు వద్ద నుండి ఆదినారాయణ బైకుపై వెళ్లుచుండగా వెంబడించి గృహప్రవేశానికి వెళ్లే ఇంటివద్దకు చేరేసరికి వెంకటరెడ్డి ఆదినారాయణను చంపాలనే ఉద్దేశ్యంతో కారుతో ఢీకొనగా ఆదినారాయణ రోడ్డు ప్రక్కన పడిపోగా వెంకటరెడ్డి కారుతో పారిపోయాడు. దీనిపై యర్రగొండపాలెం పోలీసు స్టేషన్లో రోడ్డు ప్రమాదం కేసుగా నమోదయింది. దాంతో కానాల వెంకట నారాయణ అలియాస్ వెంకటరెడ్డి, అశోక్ లను కారుతో సహా స్టేషనుకు తీసుకునిరాగా అశోక్ పోలీసులతో వెంకటరెడ్డి కారును ప్రొద్దుటూరులో ఇరవై తేదీ రాత్రి ఇచ్చి యర్రగొండపాలెంలో చిన్న ఆక్సిడెంట్ జరిగిందని నేను బెంగుళూరు వెళ్లి వస్తానని కారు నాదగ్గర ఉంచామన్నారని పోలీసులకు తెలిపారు. తరువాత వెంకటరెడ్డికి ఎర్రగొండపాలెం పోలీసులు విచారించగా తాను హైదరాబాద్ నుండి కర్నూల్ కు వెళ్లుచుండగా, యర్రగొండపాలెం వచ్చు సరికి కారు ఒక మోటార్ సైకిల్ కు తగిలిందని, నేను బెంగుళూరుకి వెళ్ళవలసివుందని కారును ఆపకుండా ప్రొద్దుటూరు వెళ్లి కారు అశోక్ కి ఇచ్చానని అబద్దాలు చెప్పి, వాస్తవాలు దాచిపెట్టాడు. ఆ తరువాత మరల మస్తాన్ ద్వారా రాజశేఖర్ ను, వెంకటరెడ్డిని, అశోక్ ను రమ్మని మస్తాన్ రెడ్డి పిలువగా ఈనెల పదమూడో తేదీ రాత్రి అశోక్ కర్నూలు నుండి యర్రగొండపాలెం రాగా తరువాత పద్నాలుగో తేదీ ఉదయం వెంకటరెడ్డి యర్రగొండపాలెం వచ్చి గురు ప్రసాద్, మస్తాన్ రెడ్డిలను కలువగా ఒక లక్ష రూపాయలు మస్తాన్ రెడ్డి ఖర్చులకు వారికి ఇవ్వగా ఆ రోజు వెంకటరెడ్డి, అశోక్, రాజశేఖర్, రాజశేఖర్ అన్న రామకృష్ణలు ఆదినారాయణ అన్నను చంపుటకు మూడు కత్తులు కొలిమి వద్ద కొనుగోలు చేసారని కారంను కిరానా షాపులో కొనుగోలు చేసారు. తరువాత ఆదినారాయణ కదలికలపై రాజశేఖర్ తిరుగుతూ మస్తాన్ మరియు మస్తాన్ రెడ్డి దగ్గర నుండి సమాచారం తీసుకుంటూ ఈ నెల పదిహేనో తేదీన ఆదినారాయణ విజయవాడ నుండి త్రిపురాంతకం వచ్చి బస్సు మారతాడని మస్తాన్ రెడ్డి, మస్తాన్ ద్వారా అశోక్, రాజశేఖర్ కు తెలియపరచగా, వీరంతా త్రిపురాంతకం హైవే జంక్షన్ వద్ద మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు కాపు కాయగా అతను రానందున మరల అక్కడ నుండి బయలుదేరి యర్రగొండపాలెం బస్టాండుకు వచ్చి రాత్రి పదిగంటల వరకు ఉండగా ఆదినారాయణ రాలేదు. తరువాత ఈనెల పదహారో తేదీ మధ్యాహ్నం నాలుగు గంటలకు మస్తాన్ రెడ్డి జగన్నాధం మస్తాన్ కు ఫోన్ చేసి ఆదినారాయణ గోశాలకు వెళ్లే అవకాశం వున్నదని చెప్పగా ఆ విషయం మస్తాన్ అశోక్, రాజశేఖర్ లకు చెప్పగా వెంటనే వెంకటరెడ్డి, అశోక్, రాజశేఖర్, రామకృష్ణలు గోశాలకు వెళ్లే రోడ్డులో ఇటుకల బట్టికి ఎదురుగా వున్న ఖాళీ స్థలంలో కాపు కాచి రాజశేఖర్ బైక్ ను ఇటుకల బట్టి దగ్గర పెట్టి ఉండగా ఆదినారాయణ నారాయణ సింగ్ అను వ్యక్తిని తన బైక్ పై ఎక్కించుకుని గోశాలకు వెళ్లి తిరిగి సాయంత్రం ఆరున్నర గంటలకు గోశాల నుండి తిరిగి వచ్చుచుండగా ఒకరు పొలం దగ్గర ఉండగా ముగ్గురు ఆదినారాయణను అడ్డుకుని వెనుక వున్నా వ్యక్తిని ఒకరు పీక పట్టుకొని నెట్టుకుంటూ వెళ్లి ప్రక్కనే ఉన్న డ్రైనేజీ కాలువలో పడవేసి, ఆదినారాయణ కళ్ళల్లో రామకృష్ణ కారం కొట్టగా అశోక్, వెంకట రెడ్డిలు వెనుక నుండి వచ్చి వెంకటరెడ్డి కత్తితో ఆదినారాయణను తల వెనుక వీపు వైపు ఇష్టం వచ్చినట్లు నరకగా తరువాత వెనుక కూర్చున్న వ్యక్తిని తీసుకుని ప్రక్కకు వెళ్లిన రాజశేఖర్ కూడా వచ్చి కత్తితో నరికాడు. తరువాత అందరు పక్కన వున్న బండ రాళ్లను తీసుకొని ఆదినారాయణ ఇంకా బ్రతికే ఉన్నాడేమోనని అనుకుని అనుమానంతో ముఖంపై బలంగా కొట్టారు. దీంతో ఆదినారాయణ చనిపోయాడని నిర్ధారించుకున్న తరువాత వీరంతా కత్తులు తీసుకొని మోటారు సైకిలుపై ముగ్గురు, చేలల్లో ఒకరు నడుచుకుంటూ వెళ్లిపోయారు. అయితే ఈ నెల ఇరవై మూడోతేదీ ఉదయం పోలీసులకు అందిన సమాచారంపై ముద్దాయిలను కుంటలోని ఒక హొటల్ గదిలో ఉన్న వీరిని అరెస్టు చేసి వారి వద్దనున్న నాలుగు మొబైల్ ఫోన్లు సీజ్ చేయడంతో పాటు కిరాయికి వచ్చిన ముద్దాయిల సమాచారంపై గోశాల కొండ వెనుక మూడు కత్తులను స్వాధీనపరుచుకోవడమైనది. ఆదినారాయణను చంపిన నలుగురు తమ బట్టలను అనగా ఆదినారాయణను చంపినప్పుడు వేసుకున్న బట్టలను గోశాల కొండ వెనుక కత్తులను పడవేసిన ప్రాంతంలో కాల్చివేశారని ఎస్పీ తెలిపారు.

## విభజన హామీ ప్రకారం రామాయపట్నం పోర్టును త్వరితగతిన నిర్మించాలి




ఢిల్లీ.మార్చి 24. ప్రజాపాలన ప్రతినిధి :విభజన సమయంలో పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీ మేరకు రామాయపట్నం ఓడరేవును నిర్మించాలని కేంద్రాన్ని నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. తొలుత దుగరాజపట్నంలో నిర్మించ తలపెట్టి స్థలంలోని కొన్ని ఇబ్బందుల వల్ల తర్వాత రామాయపట్నం లో ఓడరేవును నిర్మించాలని నిర్ణయించారు. దీనికి ఏపీ ప్రభుత్వం ఇప్పటికే 3000ఎకరాలను గుర్తించింది. కానీ కేంద్రం వైపు నుండి నిర్మాణంలో జాప్యం జరుగుతుంది, విభజన హామీ మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గురువారం ఓడరేవులు, షిప్పింగ్ పొద్దులపై ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు లోక్సభలో మాట్లాడారు. ఓడరేవుల పరిశ్రమలో మనదేశం 18 వస్థానంలో ఉందని, ఇది ప్రభుత్వం చేపట్టిన ఆత్మనిర్భర్, పీఎల్ఐ, మానుఫ్యాక్చరింగ్ హబ్ తదితర అంశాల వల్ల సాధ్యమైందని అభినందించారు. ఓడరేవులు, షిప్పింగ్ శాఖకు గతేడాదితో పోల్చుకుంటే 33శాతం నిధులు బడ్జెట్లో తగ్గించబడ్డాయని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సాగరమాల కార్యక్రమానికి కేవలం రూ.360కోట్లు కేటాయించారని, ఇది దాని అంచనా అవసరంలో కేవలం 52శాతం మాత్రమే అని అన్నారు. ఇలా అయితే ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోగలమని అన్నారు. అదేవిధంగా మైనర్పోర్టుల అభివృద్ధికి తీవ్ర కొరత ఏర్పడిందని.. మంత్రిత్వ శాఖ డిమాండ్ రూ.128కోట్లు కాగా రూ.52.79కోట్లు అందించారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాళ్ వంటి తీర రాష్ట్రాల్లో కేంద్రం బహుళ ప్రాజెక్టులను ప్లాన్ చేసిందని, అయితే పురోగతి లేదని అన్నారు. దీన్ని సాధించడానికి కేవలం ప్రైవేట్ వ్యక్తులపై ఆధారపడకుండా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాలని, భవిష్యత్ తరాల కోసం పోర్టులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గతి శక్తి ప్రాజెక్టు కింద.. కేంద్రం రోడు, రైల్లు మార్గాల అభివృద్ధిపై దృష్టిసారించింది.. అయితే మేజర్, నాన్- మేజర్ పోర్టులను అనుసంధానించడంపై దృష్టిసారించాలని సూచించారు. ఓడరేవులను సజావుగా నిర్వహించడానికి అన్ని అనుమతులు సకాలంలో అందించబడే సింగిల్ విండో పాలసీని రూపొందించాలన్నారు. ఆర్టీఓ పరిధిలోని 50సేవలను డిజిటలైజ్డ్ పరిధిలోకి తీసుకువచ్చారు, అలాగే దీనిని పోర్టుల్లో కూడా పునరావృతం చేయాలని కోరారు. వన్ నేషన్ వన్ కార్డ్ వంటి పథకాలను ప్రభుత్వం నొక్కి చెబుతోంది. కస్టమ్ హౌస్ ఏజెంట్లు, ట్రక్ ఆపరేటర్లు, లోడింగ్, అన్లోడ్ చేసే ఏజెన్సీలతో సహా పోర్టులు, పబ్లిక్ మరియు ప్రైవేట్లో అనేక సర్వీస్ ప్రొవైడర్లు కూడా ఉన్నారు. ఏదైనా భారతీయ ఓడరేవులో పనిచేయడానికి వారికి ఒక దేశం, ఒక రిజిస్ట్రేషన్ విధానం కూడా అవసరం. గిడ్డంగులు, స్టోరేజ్ల వంటి వాటితో పోర్టు నగరాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెయిన్ల్యాండ్ కంటైనర్ ఓడలు మనదేశం వైపు ఆకర్షణీయంగా లేవని, యూఏఈ, సింగ్పూర్ వంటి దేశాలను ఎంచుకోవడం జరుగుతుందన్నారు. భారతీయ ఓడరేవుల వద్ద జాప్యం, అధిక సుంకాలు, అధిక బంకరింగ్ ఖర్చులు అనుకూలంగా లేకపోవడానికి ప్రధాన కారణాలని అన్నారు. దీన్ని పరిష్కరించుకోవాలని అన్నారు. మెరుగైన మల్టీ మోడ్ లాజిస్టిక్స్ కోసం కేవలం ఎన్హెచ్ఏఐ ద్వారా మాత్రమే కాకుండా రైల్వేస్ ద్వారా కూడా ప్రాణాళిక చేయడం ద్వారా మన సరఫరా గొలుసుల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని సూచించారు. పెద్ద ఓడల ఛానల్ లోతులను డ్రెడ్జింగ్ (నీటి అడుగున ఉండే శిథిలాలు, అవక్షేపాలు తొలగించే ప్రక్రియ) అనేది అధిక వ్యయాలతో కూడుకున్న ప్రక్రియ అని, దీని విషయంలో విశాఖపట్నం ఓడరేవు తీవ్రంగా నష్టపోతోందని, కేంద్రం ఈ విషయంలో కార్యాచరణ చర్యల్లో ఉదారమైన మద్దతు ఇవ్వాలని కోరారు. కోస్టల్ బెర్త్ స్కీం కింద పోర్టులను అభివృద్ధి చేయాలని కేంద్ర యోచిస్తోంది, కానీ కార్యచరణలో జాప్యం ఉందన్నారు. 7500కి.మీ తీర ప్రాంతం ఉన్న మన దేశంలో తీరప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాల్సి ఉందని, మేజర్, నాన్ మేజర్ పోర్టులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇన్ లాండ్ కార్గో మూవెంట్ ద్వారా నదులు, కాలువలు ద్వారా సరుకు రవాణా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు.

# సినిమాస్కోప్

# హిందీ 'జెర్సీ' ని మరోసారి వాయిదా వేస్తారా..?




తెలుగులో నాని హీరోగా నటించిన "జెర్సీ" చిత్రాన్ని అదే పేరుతో హిందీలో రీమేక్ చేసిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ స్టార్స్ షాహిద్ కపూర్ - మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. అప్పుడెప్పుడో పూర్తైన ఈ చిత్రం కరోనా పాండమిక్ కారణంగా వాయిదా పడుతూ వచ్చింది.యితే ఇటీవల సమ్మర్ సీజన్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 14న విడుదల కావాల్సిన 'లాల్ సింగ్ చద్దా' వాయిదా పడిన నేపథ్యంలో.. అదే డేట్ కి 'జెర్సీ' చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు నిర్ణయించారు. అయితే ఇప్పుడు మరోసారి ఈ సినిమా వాయిదా పడే అవకాశం కనిపిస్తోందని టాక్ నడుస్తోంది.దీనికి కారణంగా అదే సమయంలో రెండు భారీ చిత్రాలను రిలీజ్ చేస్తుందటమేనని అంటున్నారు. యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'కేజీయఫ్: చాప్టర్ 2' సినిమాని ఏప్రిల్ 14న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఫస్ట్ పార్ట్ ఊహించని విధంగా భారీ వసూళ్లు రాబట్టడంతో ఇప్పుడు 'కేజీఎఫ్ 2' పై అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. నార్త్ మార్కెట్ లో 'జెర్సీ' పై ఈ సినిమా ప్రభావం పడుతుందని విశ్లేషకులు అభిప్రాయ పడుతుండగా.. ఇప్పుడు ఏప్రిల్ 13న 'బీస్ట్' చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు.'మాస్టర్' చిత్రం హిందీలో కూడా మంచి వసూళ్లు రాబట్టింది కాబట్టి.. 'బీస్ట్' ని కూడా హిందీలో విడుదల చేసే ఛాన్స్ ఉంది. ఇలా రెండు పెద్ద సినిమాలు థియేటర్లలోకి వస్తున్న సమయంలో 'జెర్సీ' ని తీసుకురావడం అంటే రిస్క్ చేస్తున్నట్లే అనుకోవాలి. వాటి కంటే భిన్నమైన జోనర్ అయినప్పటికీ ఎంతో కొంత ఎఫెక్ట్ కచ్చితంగా పడుతుంది.'జెర్సీ' మేకర్స్ కరోనా థర్డ్ వేవ్ తర్వాత తిరిగి ప్రమోషన్స్ స్టార్ట్ చేయకపోవడంతో.. ఎక్కడా సందడి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ఒకవేళ అదే రోజు విడుదల చేస్తే రెండు పెద్ద చిత్రాల తుఫానులో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ట్రేడ్ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. మరి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.'జెర్సీ' తెలుగులో కమర్షియల్ గా బ్లాక్ బస్టర్ కాకపోయినా.. ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. ఈ క్రమంలో జాతీయ అవార్డు కూడా అందుకుంది. 'అర్జున్ రెడ్డి' రీమేక్ తో ఘనవిజయం సాధించిన షాహిద్ కపూర్.. ఈ రీమేక్ పై నమ్మకంగా ఉన్నాడు.అల్లు అరవింద్ సమర్పణలో అల్లు ఎంటర్టైన్మెంట్స్ - దిల్ రాజు ప్రొడక్షన్ - సితార ఎంటర్టైన్మెంట్స్ - బ్రాట్ ప్రొడక్షన్స్ సంస్థలు కలిసి ఈ చిత్రాన్ని నిర్మించాయి. దిల్ రాజు - సూర్యదేవర నాగవంశీ - అమన్ గిల్ సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకు బన్నీ వాసు సహ నిర్మాతగా వ్యవహరించారు.సచేత్-పరంపర సంగీతం సమకూర్చగా.. అనిరుధ్ రవిచంద్రన్ బ్యాగ్రౌండ్ స్కోర్ కంపోజ్ చేశారు. అనిల్ మెహతా సినిమాటోగ్రఫీ అందించారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు.

# అజిత్ రెమ్యునరేషన్ తెలిస్తే మైండ్ బ్లాంకవ్వాల్సిందే



తమిళ ఇండస్ట్రీలో ఇళయదళపతి విజయ్ తల అజిత్ లకున్న క్రేజే వేరు. వీరి సినిమా విడుదలైందంటే థియేటర్ల వద్ద ఫ్యాన్స్ చేసే హంగామా మామూలుగా వుండదు. బాక్సాఫీస్ వద్ద వీరి సినిమాలు చేసే హల్ చల్ అంతా ఇంతా కాదు. ఏకంగా బాక్సాఫీస్ ని షేక్ చేసేస్తుంటాయి. రికార్డు స్థాయిలో వసూళ్లని కురిపిస్తుంటాయి. అంతే కాకుండా వీరి సినిమాలు వందల కోట్లు వసూలు చేస్తూ ఇప్పటికే రికార్డులు సృష్టిస్తుండటంతో వీరికి తమళ ప్రేక్షకులు గత కొన్నేళ్లుగా బ్రహ్మరథం పడుతున్నారు.సూపర్ స్టార్ రజినీకాంత్ ఫ్లాపులతో సైడవుతుండటంతో ఆ స్థానానికి ఈ ఇద్దరు హీరోలు గత కొన్నేళ్లుగా పోటీపడుతున్నారు. ఈ పోటీలో ముందు వరుసలో నిలుస్తున్నాడు హీరో విజయ్. అయితే అజిత్ కూడా విజయ్కి దరిదాపుల్లోనే వున్నాడు. ఈ ఇద్దరు హీరోలు దాదాపు గా 100 కోట్ల వరకు పారితోషికాలు తీసుకుంటున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా అజిత్ కొత్త ప్రాజెక్ట్ కోసం 100 కోట్లకు మించి పారితోషికం కింది డిమాండ్ చేసినట్టుగా చెబుతున్నారు.అజిత్ నటించిన తాజా చిత్రం వలిమై ఖాకీ నేర్కొండ పార్వై ఫేమ్ హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని బోనీ కపూర్ అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక డివైడ్ టాక్ ని సొంతం చేసుకుంది. అయినా సరే బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రికార్డుల మోత మోగించింది. వసూళ్ల పరంగా రికార్డులు సృష్టించింది. డివైడ్ టాక్ ని సొంతం చేసుకున్నా ఈ మూవీ భారీ వసూళ్లని సాధించడం అజిత్ కున్న క్రేజ్ ని తెలియజేసిందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.వలిమై దాదాపు 200 కోట్ల మేర వసూళ్లని సాధించిందరని తమిళ వర్గాలు చెబుతున్నాయి. ఈ మూవీ రిలీజ్ తరువాత వెంటనే ఇదే దర్శకుడితో మరో మూవీ మొదలుపెట్టిన అజిత్ తాజాగా నయనతార ప్రియుడు విఘ్నేష్ శివవన్ తో ఓ భారీ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ నిర్మించబోతోంది. ఇటీవలే ఈ ప్రాజెక్ట్ ని అధికారికంగా ప్రకటించారు. నయనతార హీరోయిన్ నటిస్తున్న ఈ చిత్రం కోసం అజిత్ ఏకంగా 105 కోట్లు పారితోషికం డిమాండ్ చేశారని అంత మొత్తం ఇవ్వడానికి లైకా సంస్థ రెడీ అయిందని తెలిసి అంతా షాక్ అవుతున్నారు. డివైడ్ టాక్ తెచ్చుకున్న సినిమాలకే 200 కోట్లు రాబడుతుండటంతో అజిత్ అడిగినంత ఇచ్చిన లైకా సంస్థ తనతో భారీ డీల్ ని కుదుర్చుకుందిని ఇదే ఊపుతో ఈ ప్రాజెక్ట్ ని త్వరలోనే పట్టాలెక్కించబోతోందని కోలీవుడ్ వర్గాలు చెప్పుకుంటున్నాయి.

# సామ్ బాలీవుడ్ మొదటి మూవీ రెండు కీలక అప్డేట్స్

సౌత్ లో స్టార్ హీరోయిన్ గా నిలిచిన సమంత బాలీవుడ్ ఎంట్రీకి సిద్దం అయిన విషయం తెల్సిందే. ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 వెబ్ సిరీస్ తో ఇప్పటికే ఉత్తరాది ప్రేక్షకులకు చేరువ అయిన సమంత ఇప్పుడు ఒక సినిమా తో హిందీ ప్రేక్షకుల ముందుకు వెళ్లేందుకు సిద్దం అయ్యింది. ది ఫ్యామిలీ మ్యాన్ మేకర్స్ రాజ్ అండ్ డీకే చిత్రంలో సమంత నటించబోతుందని ఇప్పటికే క్లారిటీ వచ్చింది.సమంత మొదటి హిందీ సినిమాకు సంబంధించిన విషయాలు మెల్ల మెల్లగా రివీల్ అవుతున్నాయి. ఇటీవలే ఈమె వరుణ్ దావన్ తో ముంబైలో సందడి చేసింది. దాంతో వీరిద్దరి కాంబోలో సినిమా ఉంటుందని క్లారిటీ వచ్చేసింది. ఇక తాజాగా సామ్ బాలీవుడ్ సినిమాకు సంబంధించిన రెండు విషయాలు అనధికారికంగా తెలియవచ్చాయి. మొదటిది ఈ సినిమా షూటింగ్ జులై నెలలో ప్రారంభం కాబోతుంది.షూటింగ్ కోసం ఇప్పటికే మేకర్స్ ఏర్పాట్లు షురూ చేశారట. జులై నెలలో షూటింగ్ ను ప్రారంభించి నాలుగు లేదా అయిదు నెలల్లోనే షూటింగ్ ను ముగించేలా ప్లాన్ చేస్తున్నారట. ఇక రెండవ విషయం ఏంటీ అంటే ఈ సినిమా షూటింగ్ ను ముంబై మరియు యూరప్ లో నిర్వహిస్తారట. మొత్తం షూటింగ్ లో మెజార్టీ పార్ట్ యూరప్ లో ఉంటుందని అంటున్నారు. ముంబయిలోని పలు ముఖ్య పాత్రాల్లో షూటింగ్ నిర్వహిస్తారట.ఈ ఏడాదిలోనే ఈ సినిమాను విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నామని మేకర్స్ చెబుతున్నారు. కాని సమంత బాలీవుడ్ మొదటి సినిమా ఈ ఏడాది వస్తుందనే నమ్మకం ను ఆమె అభిమానులు కలిగి లేరు. ఒక వేళ నిజంగానే ఆమె హిందీ సినిమా ఈ 2022 లో వస్తే మాత్రం ఆమె అభిమానులకు పండుగే. ఎందుకంటే ఇప్పటికే సౌత్ లో ఆమె నటించిన సినిమా లు ఈ ఏడాది బ్యాక్ టు బ్యాక్ రాబోతున్నాయి. ఈమె నటించిన




శాకుంతలం సినిమా విడుదలకు సిద్దంగా ఉంది. మరో వైపు యశోద అనే సినిమాను చేస్తుంది. అవి మాత్రమే కాకుండా తమిళంలో ఒక సినిమాను చేసిన ఈ అమ్మడు మరో వైపు తెలుగు లో విజయ్ దేవరకొండ తో కలిసి ఒక సినిమాను చేయబోతుంది. ఆ సినిమాకు మజిలీ చిత్ర దర్శకుడు శివ నిర్వాన దర్శకత్వం వహించేందుకు గాను సిద్దంగా ఉన్నాడు.మొత్తానికి సమంత వరుస సినిమాలతో సౌత్ లో ఎంతో బిజీగా ఉంది. బాలీవుడ్ రేంజ్ పారితోషికంను సౌత్ లోనే ఈమె అందుకుంటుంది. అయినా కూడా ఈమె బాలీవుడ్ లో నటించాలనే ఆసక్తితో వరుణ్ దావన్ తో కలిసి ఒక సినిమాను చేసేందుకు సిద్దం అయ్యింది. త్వరలోనే ఆ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వస్తుందని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఇండిపెండెన్స్ పీరియడ్ సినిమాలకు సెంటిమెంట్ గండం



బ్రిటీష్ కాలం నాటి కథలతో తెరకెక్కిన చాలా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బారీ విజయాల్ని సాధించిన దాఖలాలు లేవు. తెలుగుతో పాటు హిందీలోనూ అత్యంత భారీ స్థాయిలో స్వాతంత్ర్య సమరం నేపథ్యంలో ఇప్పటి వరకు చాలా సినిమాలొచ్చాయి. కానీ అందులో చాలా తక్కువ చిత్రాలు మాత్రమే విజయాల్ని సాధించాయి కానీ అత్యధిక చిత్రాలు మాత్రం భారీ డిజాస్టర్ లుగా నిలిచి భారీ నష్టాలని అందించాయి. ఈ వరుసలో హిందీ చిత్రాలతో పాటు తెలుగు చిత్రాలు కూడా చాలానే వున్నాయి. అవేంటో ఒక సారి చూద్దాం.విక్టరీ వెంకటేష్ నటించిన సుభాస్ చంద్రబోస్. దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో సి. అశ్వనీదత్ అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని నిర్మించారు. 1946 ప్రీ ఇండిపెండెన్స్ నేపథ్యంలో సాగే ఈ కథలో వెంకటేష్ తండ్రీ కొడుకులుగా ద్వి పాత్రాభినయం చేశారు. శ్రియా జెనీలియా హీరోయిన్ లుగా నటించారు. కర్నూలు సమీపంలోని ఓర్వకల్లులో ప్రత్యేకంగా ఆర్ట్ డైరెక్టర్ అశోక్ నేతృత్వంలో భారీ విలేజ్ సెట్ ని బ్రిటీష్ వారికి సంబంధించిన సెట్ లని భారీ స్థాయిలో ఏర్పాటు చేసి ఈ మూవీని నిర్మించారు. 2005 లో వచ్చిన ఈ మూవీ ఆశించిన విజయాన్ని సాధించకపోగా డిజాస్టర్ గా నిలిచింది.ఇక ఇదే పంథాలో 2008లో వచ్చిన చిత్రం ఒక్క మాగాడు. వైవీఎస్ చౌదరి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేసిన ఈమూవీని ప్రతిష్టాత్మకంగా భావించి దర్శకుడు వైవీఎస్ చౌదరి తెరకెక్కించాడు. ఈ మూవీ మీద విచ్చినన్ని విమర్శలు మరో సినిమా మీద రాలేదేమో అంతగా మీమ్స్ కామెంట్ లు వినిపించాయి. కమల్ హాసన్ తో శంకర్ తెరకెక్కించిన భారతీయుడు చిత్రాన్ని కాపీ చేసి ఈ మూవీని చేశారని చాలా మంది విమర్శలు చేశారు కూడా. ఇండిపెండెన్స్ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం బాలయ్య కెరీర్ లోనే భారీ డిజాస్టర్ గా నిలిచి షాకిచ్చింది.తెలంగాణ సాయుధ పోరాటం నేపథ్యంలో రూపొందిన చిత్రం రాజన్న. నిజాం ప్రాంత విముక్తి కోసం జరిగిన పోరాటం నేపథ్యంలో ఈ మూవీని విజయేంద్ర ప్రసాద్ తెరకెక్కించారు. రాజమౌళి పోరాట ఘట్టాలని డిజైన్ చేశారు. మల్లమ్మ అనే ఓ పాట నేపథ్యంలో సాగే ఈ మూవీలో నాగార్జున కూడా నటించారు. టైటిల్ పాత్రలో నటించారు. కథ మొత్తం మల్లమమ్మ పాత్ర చుట్టూనే తిరుగుతుంది. నాగార్జున పాత్ర అతిథి పాత్ర అని చెప్పొచ్చు. రాజమౌళి ఫాదర్ డ్రీమ్ ప్రాజెక్ట్ గా తెరపైకొచ్చిన ఈ చిత్రం ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయింది. ఇక ఇదే పంథాలో తొలి తెలుగు స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత కథ ఆధారంగా మెగాస్టార్ చిరంజీవి సైరా నరసింహారెడ్డి చిత్రాన్ని చేశారు. స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించగా బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ గురువుగా అతిథి పాత్రలో నటించారు. నయనతార తమన్నా కీలక పాత్రల్లో నటించగా సైరా నరసింహారెడ్డి పౌరుషాన్ని పరిచయం చేసే పాత్రలో అనుష్క కనిపించింది. తెలుగులో పవన్ కల్యాణ్ తమిళంలో కమల్ హాసన్ మలయాళంలో మోహన్ లాల్ ఈ చిత్ర కథని పరిచయం చేస్తూ వాయిస్ ఓవర్ అందించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయింది. బాలీవుడ్ లో ప్రీ ఇండిపెండెన్స్ స్టోరీ నేపథ్యంలో రూపొందిన రెండు చిత్రాలు కూడా భారీ డిజాస్టర్ లుగా నిలిచాయి. కంగన రనౌత్ నటించిన మణికర్ణిక అమీర్ ఖాన్ నటించిన మంగల్ పాండే చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ వైఫల్యాల్ని చవి చూశాయి. దీంతో ఇండిపెండెన్స్ నేపథ్యంలో సినిమాలు చేయాలంటేనే మన వాళ్లు భయపడుతున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com